



తెనాలిలో బేస్‌మెంట్‌లో నిలిచిపోయిన నిర్మాణ పనులు



గుంటూరులోని జగనన్న కాలనీలో పునాదులకు కూడా నోచుకోని వైనం.

జగనన్న ఊళ్లు పునాదుల్లోనే..

కాలనీలు కాదు.. ఊళ్లను నిర్మిస్తున్నాం అని ఆర్భాటంగా సీఎం జగన్ ప్రకటించి నాలుగేళ్లు అవుతున్నా కాలనీలు ఊళ్లుగా మారలేదు కాని చిట్టడవులను తలపిస్తున్నాయి. నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పేరుతో జగన్ ప్రభుత్వం చేసిన హడావుడి ప్రకటనలకే పరిమితమైందని జగనన్నకాలనీల్లోని క్షేత్రస్థాయి పరిస్థితులు చూస్తే అర్థమవుతోంది. ఇళ్లు నిర్మించి ఇచ్చే విషయంలో ప్రభుత్వం పిల్లిమొగ్గలు వేసి మెలిక పెట్టడంతో లబ్ధిదారులు నిర్మాణాలపై వెనుకంజ వేశారు. ఇప్పటికీ చాలాకాలనీల్లో రోడ్లు లేవు.. డ్రెయిన్లు లేవు.. తాగునీరు, కరెంటు లేదు. పేరుగొప్ప, ఊరుదిబ్బ అనుచందంగా జగనన్నకాలనీలు ఉన్నాయి. ఇల్లు కట్టుకోకుంటే స్థలం పోతుందని.. లేదంటే మరొకరికి ఇచ్చేస్తామని లబ్ధిదారులను బెదిరించి మరీ ఇళ్లను నిర్మించుకునేలా అధికారులు చేసినా పెద్దగా నిర్మాణాలు సాగలేదు. కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు.. ఇల్లు కట్టుకున్న తర్వాత నివాసం ఉండేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించటంలో అధికారులు విఫలమయ్యారు.

◆ నెరవేరని పేదల సొంతింటి కల

- ◆ చిట్టడవుల్లా మారిన జగనన్న కాలనీలు
- ◆ కట్టిస్తామని మడమ తిప్పిన సీఎం జగన్
- ◆ బిల్లుల జాప్యంతో బేస్‌మెంట్ల స్థాయిలోనే ఇళ్లు
- ◆ ఇంకా పూర్తికాని మౌలిక సదుపాయాల కల్పన
- ◆ సగం కాలనీల్లో స్థలాల మెరక, అప్రోచ్ రోడ్లే కరువు
- ◆ పేరుగొప్ప, ఊరుదిబ్బ అనుచందంగా జగనన్న కాలనీలు

అధికారంలోకి వస్తే పేదల సొంతింటి కలను నెరవేరుస్తా. ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వడమే కాదు. రూ.5 లక్షలు విలువ చేసే ఇంటిని నిర్మిస్తాం. తాళం ఇచ్చి లబ్ధిదారులతో నేరుగా గృహ ప్రవేశం కూడా చేయిస్తాం.
☛ ఎన్నికలకు ముందు జగన్

నవరత్నాల హామీ మేరకు పేదలకు ఇళ్లు కాదు.. జగనన్న కాలనీల పేరుతో ఊళ్లే నిర్మిస్తున్నాం. అన్ని మౌలిక సౌకర్యాలు, వసతులతో కాలనీలు ఉంటాయి. ప్రతీ ఒక్కరికీ రూ.15 లక్షల ఆస్తి ఇచ్చినట్లే.
☛ ముఖ్యమంత్రి హోదాలో జగన్



మోసం గురూ!

రూపాయి ఇవ్వకుండా గొప్పలు

పేదలందరికీ ఇళ్ల నిర్మాణం పేరుతో రూపాయి కూడా ఇవ్వకుండా తామే ఇళ్ల నిర్మించి ఇస్తున్నట్లు జగన్ ప్రచారం చేసుకున్నారు. కేంద్రం ద్వారా ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలు ఇవ్వగా వాటిని జగన్ ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుని, అది తానే ఇచ్చినట్లు లబ్ధిదారులకు ప్రచారం చేసుకుంది. ఇళ్లు తామే నిర్మించి ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటోంది. ఒక్క రూపాయి కూడా పేదోడి ఇంటి కోసం ఖర్చు చేయని ప్రభుత్వంగా సీఎం జగన్ నిలిచిపోయారని పలువురిలో అసహనం వ్యక్తమవుతోంది.



పొన్నూరు: జగనన్న కాలనీలో అసంపూర్తిగా నిర్మాణాలు





గుంటూరు పరిసరాల్లో జగనన్న కాలనీల దుస్థితి ఇదీ...

ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్, ఏప్రిల్ 26: 'పేదలకు సొంతింటి కల నెరవేరుస్తా. పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తా. వాటిని అక్క చెల్లెమ్మల పేరు మీదే రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తా.. అని పేదల ఇళ్ల నిర్మాణంపై జగన్ ఇచ్చిన హామీ అమలు అంతంతమాత్రంగానే ఉంది. హామీ ఇచ్చి ఏళ్లు గడిచినా జగనన్న కాలనీలు ఇంకా చాలావరకు అందుబాటులోకి రాలేదు. పేదలకు ఇంటిని ప్రభుత్వమే కట్టిస్తుందని, కాలనీల్లో సకల సౌకర్యాలు కల్పిస్తుందని తొలుత సీఎం జగన్ ప్రకటించారు. అయితే జగ నన్నకాలనీల ప్రారంభోత్సవం అనంతరం లబ్ధిదారులే కట్టు కోవాలని ఒత్తిడి తెచ్చారు. అయితే చాలామంది ఆసక్తి చూపలేదు. ఎన్నికలు సమీపిస్తుండటంతో గత నవంబరులో కొద్ది మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి పేదల సొంతింటి కల నెరవేర్చినట్లు ప్రకటించుకుంది. క్షేత్ర స్థాయిలో పేదల ఇళ్ల నిర్మాణం పురోగతి అధోగతిలో ఉంది. మొత్తం నిర్మాణ లక్ష్యంలో నాలుగోవంతు కూడా పూర్తి చేయలేకపోయారు. మిగిలిన ఇళ్ళ నిర్మాణం నత్తనడకన సాగు తోంది. ఇళ్ల నిర్మాణ లక్ష్యాలను సాధించడంలో ప్రభుత్వం చతికిలపడింది. కాలనీలకు మౌలిక వసతుల కల్పనలో తీవ్ర జాప్యంతోనే నిర్మాణాలు సక్ర మంగా సాగలేదని తెలుస్తోంది. పలు కాలనీల్లో పూర్తయిన ఇళ్లల్లో నివాసం ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయి. మౌలిక వసతుల కల్పన జరగకపోవడం, ఊరికి దూరంగా కాలనీలు ఉండటం, రవాణా సౌకర్యం లేకపోవడం తదతర అంశాలతో అక్కడకు వెళ్లి పెద్దమొత్తంలో వెచ్చించి ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు ఆసక్తి చూపలేదు. అధికారులు ఎన్ని ఒత్తిళ్ల తెచ్చి ఇళ్ల నిర్మాణాలు చేయించినా సకాలంలో బిల్లులు రాక చాలాఇళ్లు బేస్‌మెంట్ స్థాయిలోనే నిలిచిపోయాయి. ఇప్పటికే అప్పులు పాలయ్యాం ఇక తమ వల్ల కాదని లబ్ధిదారులు వెనుకంజ వేశారు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా అనేక జగనన్న కాలనీలు పిచ్చి చెట్లతో అధ్వానంగా మారాయి. కాలనీలల్లో అంతర్గత రహదారులు, మురుగుకాలువల నిర్మాణం, విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాల విషయంలో తీవ్రజాప్యం జరిగింది. వర్షం కురిస్తే రహదారులు తటాకాలను తలపిస్తున్నాయి. జగన్ ప్రతిపక్ష నేతగా హామి ఇచ్చిన మేరకు రూ 5 లక్షలు ఇచ్చారా? అంటే లేదు, ఇంటి నిర్మాణానికి తగ్గట్టుగా వ్యయాన్ని పెంచలేదు. ఇంటి నిర్మాణ వ్యయం భారీగా పెరిగి ఇల్లు కట్టుకోవడం లబ్ధిదారులకు సాధ్యం కాలేదు. దీంతో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు నాలుగేళ్లుగా ముందుకు సాగలేదు.



నరసరావుపేట లింగంగుంట్ల లేఅవుట్‌లో ప్రారంభం కాని ఇళ్ళ నిర్మాణాలు

● గుంటూరు జిల్లాలో మొదటి దశలో చేప ట్టిన 66వేల 546 ఇళ్లలో 27 శాతం ఇళ్లు కూడా పూర్తి చేయలేదు. అవి కూడా వసతులు లేక నివాసయోగ్యంగా లేవు. మిగిలిన ఇళ్ల పరిస్థితి చూస్తే 12,623 ఇళ్లు ఇప్పటికీ పునాదులు కూడా పూర్తవలేదు. మరో 23,078 ఇళ్లు పునాదుల దశలో ఉన్నాయి. గోడల దశలో 1,642, శ్లాబ్ దశలో 2,850, శ్లాబ్ పూర్తయినవి 2,462 ఇళ్లు ఉన్నాయి. నిర్మాణం ప్రారంభమై ఎండకు, వానకు తడిసిన ఇళ్లు అనేకం తిరిగి శిథిలమైపో తున్నాయి. దీంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. సగానికి పైగా కాలనీల్లో రోడ్లు, తాగునీరు వంటి కనీస వసతులు కూడా కల్పించలేదు. అడుగులోతు గుంతలతో, మనిషి ఎత్తు గడ్డితో చాలా చోట్ల జగనన్న కాలనీలు చిట్టడవిలా కనిపిస్తున్నాయి. వర్షం వస్తే కాలనీలు బురదమయంగా మారి ప్రమాదాలకు నిలయాలు గా ఉన్నాయి. కొందరు ఇళ్లు కట్టుకున్నా అక్కడ రోడ్డు, విద్యుత్, తాగునీరు వంటి కనీస సదుపాయాలు కూడా కల్పించకపోవడంతో లబ్ధిదారులు నివాసాలకు ఇష్టపడడం లేదు.

● పొన్నూరులో పేదల కోసం 109.29 ఎకరాల భూమిని సేకరించి 5011 మందికి పంపిణీ చేశారు. అయితే మూడేళ్లుగా కేవలం 317 మంది మాత్రమే గృహ నిర్మాణాలను పూర్తి చేసుకున్నారు. అధికారుల ఒత్తిడితో అప్పులు చేసి నిర్మాణాలు పూర్తి చేయలేక 1516 మంది మధ్యలోనే ఆపేశారు. పొన్నూరు రూరల్ మండలంలోని 22 గ్రామాల్లో 35.64 ఎకరాలు సేకరించి 1375 మందికి ప్లాట్లు కేటాయించగా 59 మాత్రమే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నారు. చేబ్రోలు మండలంలో 694 మందికి 314 మంది, పెదకాకాని మండలంలో 237 మందికి 35 మందే ఇళ్లు నిర్మించారు.




☛ తెనాలి పట్టణ, మండల గ్రామాల్లోని జగనన్న కాలనీలో పూర్తి స్థాయిలో ఇంటి నిర్మాణ పనులు చేపట్టలేదు. పెదరావూరు లే అవుట్ లలో 1802కి 467 ఇల్లు నిర్మించారు. 1097 బేస్‌మెంట్ స్థాయిలోనే పనులు నిలిచిపోయాయి. జగ్గడిగుంటపాలెంలో 1033కి 59 ఇళ్లు పూర్తికాగా 480 మంది బెస్‌మెంట్ స్థాయిలోనే ఉన్నాయి. నేలపాడు లే అవుట్‌లో 3127కి 101, గొలిడొంకలో 1729కి 25, బుర్రిపాలెంలో 3223కి 242 ఇళ్ల నిర్మాణపనులు పూర్తి అయ్యాయి. కొలకలూరు, హాఫ్‌పేటలో కూడా పూర్తిస్థాయిలో నిర్మాణపనులు చేపట్టలేదు.



ప్రత్తిపాడు : మొండి గోడలతో వెక్కిరిస్తున్న తిక్కిరెడ్డిపాలెంలోని జగనన్న కాలనీ

స్ర్కూటినీ.. ఉత్కంఠ



● తెనాలి వైసీపీ అభ్యర్థి శివకుమార్ తన నామినేషన్‌తోపాటు సమర్పించిన అఫిడవిట్ ఫారం-26

● నోటరీ చేసిన సంతకం 23వ తేదీతో ఉంటే, నిర్ధారిస్తూ శివకుమార్ చేసిన సంతకం 24వ తేదీతో ఉన్న దృశ్యం

- ● వైసీపీ నామినేషన్లు తిరస్కరించాలని డిమాండ్
- ● శివకుమార్ నామినేషన్ ఆమోదంపై ఈసీకి టీడీపీ ఫిర్యాదు
- ● మురళీకృష్ణ నామినేషన్ ఆమోదంపై కోర్టుకు వెళ్తాం : నరేంద్ర

■ తెనాలి, పొన్నూరులో **అభ్యంతరాలు**

తెనాలి(ఆంధ్రజ్యోతి), పొన్నూరుటౌన్, ఏప్రిల్ 26: సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన స్ర్కూటినీ శుక్రవారం ఆయా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారు ల కార్యాలయాల్లో జరిగింది. స్ర్కూటినీ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో జరిగింది. అయితే గుంటూరు జిల్లా పొన్నూరు, తెనాలి, బాపట్ల జిల్లాలోని చీరాల అసెంబ్లీ స్థానా లకు సంబంధించిన నామినేషన్ల స్ర్కూటినీలో ఉత్కంఠ నెల కొంది. తెనాలి, పొన్నూరు వైసీపీ అభ్యర్థుల నామినేషన్లపై టీడీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తెనాలిలో కాంగ్రెస్ తరపున ఇద్దరు నామినేషన్లు వేయగా వారి నామినేషన్లు తిరస్కరకు గురయ్యాయి. ఇక గుంటూరు పశ్చిమ, వినుకొండ లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్లపై కొన్ని అభ్యంతరాలు వచ్చాయి.

వేర్వేరు తేదీల్లో అన్నాబత్తుని సంతకాలు

తెనాలి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సమర్పించిన నామినేషన్‌లో వేర్వేరు తేదీల్లో సంతకాలు ఉండటంపై టీడీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆయన నోటరీ చేసిన సంతకం ఒక తేదీతో, అభ్యర్థి సమర్పించిన నామినేషన్ పత్రాల్లో మరో తేదీతో సంతకాలు ఉన్నాయని ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధమని తేల్చారు. ఈ నెల 23వ తేదీతో నోటరీ సంతకం ఉండగా, అభ్యర్థి సంతకం ఈ నెల 24వ తేదీతో ఉందని అభ్యంతరం చెప్పిన టీడీపీ నాయకులు దానిని తిరస్కరించాలని ఆర్వోకు సూచించారు. అయితే స్ర్కూటినీ అనంతరం ఆ నామినేషన్‌ను అనుమతించినట్లు ఆర్వో ఆన్‌లైన్‌లో పెట్టేశారు. దీనిపై టీడీపీ ఎన్నిల సంఘానికి ఫిర్యాదు చేయగా ఈసీ ఏవిధమైన నిర్ణయం తీసుకుంటుందనే దానిపై ఉత్కంఠత నెలకొంది. అయితే శివకుమార్ భార్య పుష్ప స్వతంత్ర అభ్యర్థిగా చివరి రోజు దాఖలు చేసిన నామినేషన్ చెల్లుబాటైనట్లు ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు.

మురళీకృష్ణ ఆస్తుల వివరాలపై అభ్యంతరం

పొన్నూరు వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ తన అఫిడవిట్‌లో భార్య, కుమార్తె ఆస్తుల వివరాలు అందచేయలేదని ఆయన నామినేషన్‌ను తిరస్కరించాలని టీడీపీ నాయకులు తెలిపారు. నోటరీ చేసిన వ్యక్తి అనుమతి గుంటూరుకే పరిమితమైనందున అది చెల్లదని ఫిర్యాదు చేశారు. తాము లేవనెత్తిన అభ్యంతరాల మేరకు అంబటి నామినేషన్‌ను తిరస్కరించకుండా ఆమోదించినందున కలెక్టర్‌కు, సీఈవో, న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు నరేంద్రకుమార్ స్పష్టం చేశారు.

గజదొంగ అంబటి : ధూళిపాళ్ల

పొదుపు మహిళలకు చెందిన రూ2.5 కోట్లను తన సొంత ఖాతాలకు మళ్లించుకుని కాజేసిన గజదొంగ అంబటి మురళీకృష్ణ అని పొన్నూరు టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ విలేకర్ల సమావేశంలో ఆరోపించారు. వనిత భారతీ, బాపట్ల మహిళా, భావపురి మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటీవ్ త్రిఫ్ట్ సొసైటీలు, రత్నమణి మహిళా మ్యాక్స్ లిమిటెడ్ వంటి సొసైటీల్లో మహిళలు దాచుకున్న నగదును మురళీకృష్ణ రుణాల పేరుతో సొంత ఖాతాలకు మళ్లించుకున్నారన్నారు. ఆయన దాఖలు చేసిన అఫిడవిట్‌లోనే ఈ అంశాలను పొందుపరిచినట్లు చెప్పారు. అంబటి నామినేషన్‌లో పలు అభ్యంతరాలపై తాము ఫిర్యాదు చేసినా అధికారులు ఆమోదించడం సరికాదన్నారు. బీ ఫారం సమర్పించలేదని స్వయంగా అభ్యర్థి చెప్పినా తానే ఎక్కడో పెట్టినట్లు ఆర్వో నింద తనమీద వేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల అధికారులు వైసీపీ నేతల ఒత్తిడికి లొంగిపోయారని ఆరోపించారు.




నామినేషన్ల పరిశీలనకు హాజరైన నరేంద్ర కుమార్, మురళీ

తెనాలిలో కాంగ్రెస్ గాయబ్

తెనాలిలో కాంగ్రెస్ తరపున ఇద్దరు వేసిన నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మొదట తెలంగాణకు చెందిన బషీద్ షేక్‌ను తెనాలి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా షర్మిల ప్రకటించి ఎన్నికల ప్రచార సభలో ఆయనను గెలిపించాలని కోరారు. అయితే ఆయన నామినేషన్ వేసిన తర్వాత తమ అభ్యర్థి ఆయన కాదని, స్థానికంగా ఇప్పటి వరకు ఆ పార్టీ వ్యవహారాలు చూస్తున్న డాక్టర్ చందు సాంబశివుడినే ఖరారు చేశారు. చివరి రోజున ఆయన హడావిడిగా నామినేషన్ వేశారు. అయితే బషీద్ ఓటు తెలంగాణలో ఉండటంతో ఆయన నామినేషన్‌ను స్ర్కూటినీలో అధికారులు తిరస్కరించారు. రెండో అభ్యర్థిగా రంగంలోకి దిగిన సాంబశివుడు నామినేషన్ బీ ఫారం విషయంలో తిరస్కరణకు గురైంది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరూ రంగంలో లేకుండాపోయారు.

రజిని, బొల్లా నామినేషన్లపై అభ్యంతరాలు



నామినేషన్‌లో తప్పుడు సమాచారాన్ని అందించిన పత్రం

గుంటూరు పశ్చిమ వైసీపీ అభ్యర్థి మంత్రి విడదల రజిని, వినుకొండ సిట్టింగ్ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నామినేషన్లపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వారి నామినేషన్ తప్పులతడక అని తెలిపారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా రజిని ఇష్టం వచ్చినట్లు అఫిడవిట్‌ను మార్చి వేశా రని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాస రావు మండిపడ్డారు. అమెరికా పౌరసత్వం కలిగిన రజిని భర్త కుమారస్వామి నిబంధనలకు విరుద్ధంగా చిలకలూరిపేటలో భూమి కొనడం చట్ట విరుద్ధమన్నారు. రజిని ఆదాయం లక్షల్లో ఉంటే రూ.కోట్లతో ఆస్తులు ఎలా కొనుగోలు చేస్తుందో చెప్పాలన్నారు. సాక్ష్యాధారాలతో అభ్యంతరాలు చెప్పినా రజిని నామినేషన్ ఆమోదంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామన్నారు.

● బొల్లా బ్రహ్మనాయుడు నామినేషన్‌లో తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారికి గురువారం ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా ఆమోదించారని న్యాయవాదులు మూర్తి, గోపినాథ్, జైభారత్ అభ్యర్థి చిరంజీవినాయక్ తెలిపారు. విద్యార్హత విషయంలో తేడాలు ఉన్నాయని, కేసుల అంశాలు ప్రస్తావించలేదని తెలిపారు. బొల్లా నిశాని అయితే ఇంగ్లీష్‌లో ఎలా సంతకం చేశారని, సంతకం నేర్చుకొని ఉంటే న్యాయమూర్తి చేత అఫిడవిట్ చేసి ఆర్వోకు నామినేషన్ పత్రంతో అందించాల న్నారు. వీటిపై త్వరలో హైకోర్టులో పిటీషన్ వేస్తామని తెలిపారు.

ఇద్దరు ఎన్నికల పరిశీలకులు..



నీరజ్ కుమార్ కార్తీక

గుంటూరు సిటీ, ఏప్రిల్ 26: జిల్లా లోని ఏడు నియోజకవర్గా లకు కేంద్ర ఎన్నికల కమి షన్ ఇరువురు పరిశీలకులను శుక్రవారం నియమించింది. ఐఏఎస్ నీరజ్‌కుమార్ మంగళగిరి, పొన్నూరు, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల పరిశీలకులుగా నియమితులయ్యారు. ఎన్నికల ఏజంట్లకు, ఓటర్లకు నీరజ్ కుమార్ ఫోన్ నెంబరు 9154882127లో అందు బాటులో ఉంటారని పత్రికా ప్రకటనలో తెలిపారు. మరో ఐఏఎస్ కార్తీక తాడికొం డ, ప్రత్తిపాడు, గుం టూరు వెస్ట్, గుంటూరు ఈస్ట్ అసెంబ్లీ నియో జక వర్గాలకు ఎన్నికల పరిశీలకులుగా వచ్చారు. ఆమె ఫోన్ నెంబరు 9154882128లో అందుబాటులో ఉంటారు.

నేడు నగరంలో 3కే రన్

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 26: సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా ఓటు వినియోగించుకుంటున్న యువతకు అవగాహన కల్పించడానికి నగరంలో శనివారం 3కే రన్ నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర చీఫ్ ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా, విశిష్ట అతిధులుగా కలెక్టర్ ఎం వేణుగోపాలరెడ్డి, జేసీ రాజకుమారి, ఎస్పీ తుషార్ డూడి, నగరపాలక సంస్థ కమిషనర్ చేకూరి కీర్తి, లెట్స్ ఓట్, నేషనల్ కన్వీనర్ ప్రొఫెసర్ కే సుబ్బరంగయ్య పాల్గొంటారని కలెక్టరేట్ అధికారులు తెలిపారు. 3కే రన్ ఉదయం 6 గంటలకు ఎన్టీఆర్ స్టేడియం వద్ద ప్రారంభమై మదర్ థెరిస్సా విగ్రహం, కొరిటెపాడు, ఐటీసీ హోటల్ మీదగా తిరిగి ఎన్టీఆర్ స్టేడియం వద్దకు చేరుకుంటుందని అధికారులు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్

ఓటుతోనే గుణపాఠం చెబుదాం

● గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

పెదనందిపాడు, ఏప్రిల్ 26: సీఎం జగన్మోహన్‌రెడ్డి అరాచకాలకు ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పాలని గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని నాగభైరువారిపాలెం, జరుగులవారిపాలెం, ఉప్పలపాడు, పరిటాలవారిపాలెం, అన్నవరం, పాలపర్రు, రాజుపాలెం, ఏటీపాలెం, జీజీపాలెం, రావిపాడు, గోగులమూడి, కత్రపాడు, పుసులూరు, పమిడివారిపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలపై ప్రత్యేక అధ్యయనం చేశామని, టీడీపీ అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తామన్నారు. తాగు, సాగునీటి సమస్య, పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే టీడీపీ ధ్యేయమన్నారు. ఈ ప్రాంతంలో రైతులు పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. నియోజకవర్గాల్లో నిరుద్యోగులకు వృత్తి నైపుణ్యానికి ప్రత్యేక శిక్షణ ఇప్పించి, పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ల్యాండ్ టైటిలింగ్ పేరుతో రైతుల పొలాల్లో హద్దు రాళ్ళపై జగన్ ఫొటోలు అంటించారని, ప్రజల ఆస్తిపై తన ఫొటో ముద్ర వేసుకోవడమేనా ప్రజా సంక్షేమం అని ప్రశ్నించారు. ప్రతి పేద వారిని లక్షాధికారిని చేయడమే చంద్రబాబు కల అని అన్నారు. అభివృద్ధికి పట్టంకట్టే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయని, ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు తమ ఆస్తులను కుదవపెట్టి పక్క రాష్ట్రాలకు వెళ్ళి బతకాల్సి వస్తుందన్నారు. ఈ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడి సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ మాట్లాడుతూ వైసీపీ అరాచకాలకు విసుగుచెంది వ్యతిరేకంగా ఉన్న మాలాంటి ఎందరో నాయకులు ప్రజాసంక్షేమం గురించి ఆలోచించి టీడీపీ వైపు అడుగులు వేశామని, అభివృద్ధి జరగాలంటే కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జనసేన, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్లు కొర్రపాటి నాగేశ్వరరావు, పరాంకుశ శ్రీనివాసరావు, కన్నా రవిదేవరాజు, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, టీడీపీ మైనార్టీ నాయకులు షేక్ ముజీబ్, సర్పంచ్ దండా శాంతకుమారి, కమ్మ నాగమల్లేశ్వరరావు, రావిపాటి కృష్ణప్రసాద్, ఎంపీటీసీ బొగ్గవరపు లక్ష్మీతిరుపతమ్మ, గ్రామపార్టీ అధ్యక్షులు బొగ్గవరపు చంద్రశేఖర్, నంగినేని రోశయ్య, పెంట్యాల శ్రీధర్, జాగర్లమూడి శ్రీనివాసరావు, పొన్నం నాగేశ్వరరావు, జంపని హనుమంతరావు, ఎన్నారై టీడీపీ లాస్‌ఏంజెల్స్ అధ్యక్షుడు ఆళ్ళ వెంకట్, నాయకులు పోపూరి రామచంద్రరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, మదమంచి వాసు, కుర్రి సుబ్బారెడ్డి, నిడుమోలు శ్రీనివాసరావు, కమ్మ వీరయ్య, దండా వీరయ్య, యాగంటి బొల్లారావు, గేరా వంశీ, ధూళిపాళ్ళ మోహనరావు, తుమ్మల కనకయ్యచౌదరి, రావి శివరామకృష్ణయ్య, ఆళ్ళ రాజారావు, చంద్రయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజధానిపై జగన్ మూడు ముక్కలాట

● కర్నూలు, విశాఖలో ఒక్క ఇటుకా పేర్చలేదు
● అమరావతి పనులు కొనసాగివుంటే లక్ష మందికి ఉపాధి
● అధికారంలోకి రాగానే అమరావతి పనులు ప్రారంభిస్తాం
● మంగళగిరి ఎన్నికల ప్రచారంలో నారా లోకేశ్

మంగళగిరి సిటీ, ఏప్రిల్26: అసెంబ్లీ సాక్షిగా 2014లో జగన్ మాట్లాడుతూ.. అమరావతికే సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ప్రకటించి.. అధికారంలోకి రాగానే మూడు రాజధానులను తెరమీదకు తీసుకువచ్చి అమరావతి విషయంలో మాటతప్పి మడమ తిప్పారని' టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని కృష్ణాయపాలెం ప్రాంతవాసులతో లోకేశ్ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అమరావతి పనులను కొనసాగించివుంటే లక్షమందికి ఉపాధి అవకాశాలు లభించేవన్నారు. మూడు రాజధానుల పేరిట మూడు ముక్కలాటకు తెరతీసి రాష్ట్ర ప్రజలను దారుణంగా వంచించారన్నారు. కర్నూలు, విశాఖపట్నంలో కనీసం ఒక్క ఇటుక కూడా వేయలేదన్నారు. రాజధాని ఇక్కడే వుంటుంది, జగన్‌ను నేను ఒప్పిస్తానని చెప్పిన ఆళ్ల రామకృష్ణారెడ్డి మూడు రాజధానులకు మద్దతుగా ఓటు వేశారని చెప్పారు. మూడు రాజధానుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కృష్ణాయపాలెం దళిత రైతులు ఆందోళన చేస్తే మాదిగలపై ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయించి జైలుకు పంపారని, ఆ రైతులకు టీడీపీ అండగా నిలిచిందని గుర్తుచేశారు. అమరావతిలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎం, విట్ యూనివర్సిటీలలో వేలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆగిపోయిన అమరావతి పనులను ప్రారంభించి ఈ ప్రాంతంలోనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని లోకేశ్ స్పష్టం చేశారు.



సమస్యలపై లోకేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కృష్ణాయపాలెం వాసులు



కృష్ణాయపాలెం గ్రామస్థులతో మాట్లాడుతున్న నారా లోకేశ్

పాతికేళ్ల అభివృద్ధిని విస్మరించారు

పాతికేళ్లుగా మంగళగిరి నియోజకవర్గంలో గెలిచినోళ్లు ఈ ప్రాంత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని లోకేశ్ విమర్శించారు. తాను ఇక్కడి ఓడినప్పటికీ ప్రజల మనస్సు గెలవాలని భావించి సొంత నిధులతో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానని తెలిపారు. గత అయిదేళ్ల నుంచి తాను చేసిన సంక్షేమంలో గెలిచిన వాళ్లు కనీసం పది శాతమైనా చేశారా అని ప్రశ్నించారు. అబద్ధాలను చెప్పడంలో సీఎం జగన్‌తోపాటు ఆళ్ల రామకృష్ణారెడ్డి వంటి సామంతులు మాస్టర్స్ డిగ్రీ చేశారన్నారు. మంగళగిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గంలో భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ నిర్మాణంతోపాటు ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామని, కృష్ణాయపాలెం నుంచి పెనుమాక వెళ్లే బ్రిడ్జిని పునర్నిర్మిస్తామని, అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మంగళగిరి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానన్నారు.



వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న నారా లోకేశ్

సమస్యలపై లోకేశ్‌కు వినతి

కృష్ణాయపాలెం వాసులు తమ సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, దళిత శ్మశానవాటికకు వెళ్లే రహదారి, ప్రహరీ నిర్మాణం చేపట్టాలని, ఇళ్లులేని వారికి ఇళ్ల పట్టాలు, ఇళ్లు నిర్మించాలని, జాతీయ రహదారికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలని, పూర్తయిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని, కమ్యూనిటీ హాలు నిర్మించాలని, విద్యార్థులకు పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం అమలు చేయాలని, చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలపై లోకేశ్ స్పందిస్తూ ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తామని, దామాషా ప్రకారం శ్మశానాలకు స్థలాలు కేటాయిస్తామని, నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడంతోపాటు ప్రభుత్వ స్థలాల్లో నివాసం వుంటున్న వారికి శాశ్వత పట్టాలిస్తామని, రైతులను ఆదుకుంటామని, మద్యం నియంత్రణకు చర్యలు తీసుకుంటామని, లారీలపై గ్రీన్ ట్యాక్స్ భారం తగ్గిస్తామని, పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం అమలు చేస్తామని, చదువుకున్న యువతకు అర్హతను బట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

రాష్ట్రంలో వైసీపీ పనైపోయింది

● కూటమి ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణదేవరాయలు
● డాక్టర్ అరవిందబాబుతో కలసి ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో శ్రీకృష్ణదేవరాయలు, అరవిందబాబు తదితరులు

రొంపిచర్ల, ఏప్రిల్ 26: రాష్ట్రంలో వైసీపీ పని అయిపోయిందని నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మండలంలోని మునమాక, విప్పర్లపల్లి, వడ్లమూడివారిపాలెం, సుబ్బయ్యపాలెం, తురుమెళ్ళ, ముత్తనపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబుతో కలసి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ప్యాక్ సర్వేలన్నీ బోగస్ అన్నారు. ఆ సర్వేలతో ప్రజలను, ఎమ్మెల్యేలనే కాక ముఖ్యమంత్రిని కూడా మోసం చేస్తున్నారన్నారు. ఇటీవల నిర్వహించిన సిద్ధం సభలకు రూ.700 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి ప్రలోభాలతో జనాన్ని తరలిస్తున్నారన్నారు. తాను ఏనాడు వైసీపీని విమర్శించ లేదన్నారు. తనపై అనవసరంగా వక్రీకరించి రాతలు రాస్తున్నారని తెలిపారు. పల్నాడులో టీడీపీకి ఎక్కడ చూసినా జనం ప్రభంజనంలా వస్తున్నారన్నారు. ఆ పార్టీ మాదిరిగా ఎక్కడా ప్రలోభాలు పెట్టలేదన్నారు. సోషల్ మీడియాలో తనపై చేస్తున్న అసత్య ప్రచారాలను ఘాటుగా ఖండించారు. పల్నాడు ప్రజల ఆశీస్సులతో ముందుకు వెళ్తున్నానన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గాలి టీడీపీ వైపు తిరిగిందని, ఎక్కడ చూసినా సభలకు, కార్యక్రమాలకు స్వచ్ఛందంగా ప్రజలు తరలి వస్తున్నారన్నారు. రైతు పంట కోసం ఏ విధంగా కష్టపడతాడో పల్నాడు కోసం, ప్రజల కోసం తాను కష్టపడుతున్నానని తెలిపారు. ప్రజలు తమ పార్టీ వైపే ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల వరకు ప్రతి టీడీపీ కార్యకర్త, నాయకుడు కష్టపడుతూ ఉండాలన్నారు.

అరవింద బాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఎంపీ, ఏడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తామని తెలిపారు. వైసీపీ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తమ విజయం తథ్యమన్నారు. నరసరావుపేట అసెంబ్లీ సీటు గెలిచి చంద్రబాబుకు కానుకగా ఇస్తానన్నారు. నరసరావుపేట నియోజక వర్గంలో ప్రతి చోట టీడీపీకి మెజార్టీ వస్తుందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ సయ్యద్ జిలానీ, బీజేపీ నాయకులు రామకృష్ణ, గోనుగుంట్ల కోటేశ్వరరావు, వేల్పుల సింహాద్రి యాదవ్, పులుకూరి జగ్గయ్య, పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్, మెట్టు వెంకటేశ్వరరెడ్డి, రామ్మూర్తి, ఇంటూరి ప్రసాదు, వేణు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

● ఒక గంట ముందుగా కేంద్రాలకు రావాలి
● గుంటూరు నగరంలో 14, తెనాలిలో 3 పరీక్షా కేంద్రాలు
● జిల్లా కో-ఆర్డినేటర్ శేఖర్ వెల్లడి

గుంటూరు(విద్య), ఏప్రిల్ 26:పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం కోసం నిర్వహించే పాలిసెట్ ప్రవేశ పరీక్ష శనివారం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరగనుంది. విద్యార్థులు కేంద్రాలకు కనీసం ఒక గంట ముందుగా చేరుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ నల్లపాడు ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ టి.శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాలిసెట్ కోసం జిల్లాలో మొత్తం 14 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గుంటూరు నగరంలో 11 కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఆయా కేంద్రాలలో 4,628 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. అలాగే మరో వైపు తెనాలిలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆయా కేంద్రాల నుంచి 772 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.

అక్రమ నిర్బంధం ఘటనలో

పోలీసులకు సమన్లు

చుండూరు ఏప్రిల్ 26 : జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి, చుండూరుకు చెందిన గూదేటి బాలకోటిరెడ్డిని అక్రమంగా నిర్బంధించారన్న కేసులో తెనాలి రెండవ అదనపు కోర్టు శుక్రవారం పోలీసులకు సమన్లు జారీచేశారు. 2023 జూలై 2న అప్పటి చుండూరు ఎస్ఐ నవీన్‌కుమార్ బాలకోటిరెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదుచేసి వివిధ పోలీస్‌స్టేషన్‌లు తిప్పుతూ అతన్ని చిత్ర హింసలకు గురిచేశారు. దీనిపై కోటిరెడ్డి ప్రైవేటు కేసు దాఖలు చేశారు. కోర్టు విచారణ అనంతరం అప్పటి చుండూరు సీఐ అంబటి రాజమోహన్, ఎస్ఐ నవీన్‌కుమార్, అమర్తలూరు, కొల్లూరు, భట్టిప్రోలు, నగరం ఎస్ఐలు సురేష్, గార్లపాటి రాజ్యలక్ష్మి, అంబటి చంద్రశేఖర్, డీ.రామకృష్ణలకు ఐపీసీ 365, 346, 324, 509 సెక్షన్ల కింద పోలీసు అధికారులకు సమన్లు జారీచేశారు.



వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

ఎన్నికల్లో పోటీ చేసే అర్హత వైసీపీకి లేదు

● 1592 చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్లూరు, ఏప్రిల్ 26: రాష్ట్ర రాజధానిని నాశనం చేద్దామనుకునే వైసీపీ వారికి ఓట్లు ఎలా వేస్తారని అమరావతి రాజధాని నిర్మాణానికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, మహిళలు రైతు కూలీలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న నిరసన దీక్షలు శుక్రవారం నాటికి 1592వ రోజుకు చేరుకున్నాయి. విజనరీ రాష్ట్ర సీఎం అయితే భావి తరాల వారి భవిష్యత్ బంగారు బాట అవుతుందని స్పష్టం చేశారు. అప్పులుచేసి పాలించటం ఎవరైనా చేస్తారని, సీఎం కానవసరం లేదన్నారు. అభివృద్ధిచేసి పంపదను సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేసే వారే సీఎం కావాలన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలలో నిరసన దీక్షలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి.

నందివెలుగు చెక్‌పోస్ట్ వద్ద **రూ.లక్ష స్వాధీనం**

తెనాలి రూరల్, ఏప్రిల్ 26: నందివెలుగు చెక్‌పోస్ట్ వద్ద ఓ కారులో రూ.లక్ష స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో దుగ్గిరాల మీదుగా తెనాలి వైపు వస్తున్న ఓ కారును నందివెలుగు చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ చేయగా ఎటువంటి బిల్లులు లేకుండా ఉన్న రూ. లక్ష నగదును గుర్తించి సీజ్‌చేసినట్లు రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.

సత్యా ఎలక్ట్రానిక్ షోరూం ప్రారంభం



షోరూంను ప్రారంభిస్తున్న ఎండీ జాన్సన్ అసారియా, ప్రాపర్టీ ఓనర్ శ్రీనివాస్

గుంటూరు, ఏప్రిల్ 26: గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో పాత ఇన్‌కంటాక్స్ కార్యాలయ భవనంలో సత్యా ఎలక్ట్రానిక్ గృహోపకరణాల షోరూం ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జాన్సన్ అసారియా, ప్రాపర్టీ ఓనర్ శ్రీనివాస్‌లు శుక్రవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతమైన, నమ్మకమైన ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను అందించే సత్యా సంస్థలో అందరికి అందుబాటు ధరల్లో లభిస్తాయన్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు, ఎల్ఈడీ టీవీలతో పాటు ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలన్నీ ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని కంపెనీల ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను నాణ్యమైన, నమ్మకమైన వస్తువులతో పాటు అందుబాటు ధరల్లో అందించటమే సత్యా సంస్థ లక్ష్యమన్నారు. ప్రతి రూ.20 వేల పైన కొనుగోలుపై బంగారు నాణెం ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అంతేగాక వివిధ రకాల బ్రాండ్లకు చెందిన మొబైల్ ఫోన్‌ల నుంచి మిక్సీలు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కూలర్లు ఒకే షోరూంలో అందుబాటులో ఉంచారు. కార్యక్రమంలో సత్యా సంస్థ జనరల్ మేనేజర్ సెండిల్ కుమార్ పలువురు సంస్థ సిబ్బంది ఉన్నారు.



గుంటూరులోని సత్యా షోరూం

62,153 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 59,655 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 62,153 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 42,701 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8000	18000
నెంబరు. 5	10000	15500
273	12000	14000
341	8000	17000
4884	11000	13000
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20000
బ్యాడిగి	8000	17000
దేవనూరు డీలక్స్	8500	15500
తెల్లకాయలు	5000	11000

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.80 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	136, 147,156
చికెన్ విత్ స్కిన్	260.00
చికెన్ స్కిన్ లెస్	270.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



ఎన్నికల ప్రచారంలో నసీర్‌కు దిష్టి తీస్తున్న మహిళలు

టీడీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి

● తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్

గుంటూరు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం హయాంలోనే తమ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని స్థానిక ప్రజలు చెబుతున్నారని గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పులో ఆయన చేపట్టిన ప్రజాదీవెన యాత్ర పదోరోజు విజయవంతంగా సాగింది. పాతగుంటూరు 9వ డివిజన్ సుద్దపల్లి డొంక, కృష్ణనగర్, యాదవుల బజారుల్లో శుక్రవారం ఆయన ఇంటింటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ సుద్దపల్లి డొంక, కృష్ణానగర్ ప్రాంతం తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు. స్థానిక ప్రజలు కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీకి మద్దతు తెలియచేశారని వారిమీద కక్షతో ఇక్కడ వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా ఎటువంటి అభివృద్ధి చేయకుండా అడ్డుపడ్డారని ఆరోపించారు. సుద్దపల్లి డొంక మెయిన్ రోడ్‌లో తట్ట మట్టి వేసిన పాపాన పోలేదని, సరైన మంచినీటి సదుపాయం కానీ, వీధి లైట్లుగానీ, పారిశుధ్య నిర్వహణగానీ లేదని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే పాత గుంటూరు ప్రాంతం అభివృద్ధి చేసి చూపుతామని నసీర్ తెలియచేసారు. స్థానిక ప్రజలంతా ముక్తకంఠంతో కూటమి పార్టీకి మద్దతు తెలియచేస్తున్నారని, వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫాకి బుద్ధి చెప్పడానికి మరొకసారి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరాకుల ప్రభాకర్, దాసరి అశోక్, కన్నీబోయిన సాయి, కందుకూరు వెంకట్, కొలగాని సుబ్బారావు, వీర్రాజు, శ్రీనివాసు, రామకృష్ణ, ఆలా సురేష్, మాదాసు సోమశేఖర్ పాల్గొన్నారు.

మంత్రి రజిని నామినేషన్ చెల్లదు

● కనపర్తి శ్రీనివాసరావు, మద్దిరాల మ్యానీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కనపర్తి, మ్యాని

గుంటూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మంత్రి విడదల రజిని నామినేషన్ పూర్తి తప్పులతడక అని ఆమె ఇచ్చిన ఎన్నికల అఫిడవిట్‌లో అనేక తీవ్రమైన తప్పులు దొర్లాయని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు మండిపడ్డారు. టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి తనకు ఇష్టం వచ్చినట్లు అఫిడవిట్‌ను పూర్తిగా మార్చి వేసిందని, అది ఎన్నికల నియమావళికి పూర్తి విరుద్ధమని అన్నారు. మంత్రి రజిని భర్త కుమారస్వామి అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నాడని, అక్కడ పౌరసత్వం కలిగిన ఏ వ్యక్తి భారతదేశంలో ఎటువంటి వ్యవసాయ భూమి కొనటానికి వీల్లేదని, కానీ నిబంధనలకు విరుద్ధంగా కుమారస్వామి చిలకలూరిపేటలోని పోలిరెడ్డిపాలెం గ్రామంలో సర్వే నెంబర్ 144/13ఏలో 50 సెంట్ల భూమి కొనటం చట్ట విరుద్ధమన్నారు. అఫిడవిట్‌లో 2021లో వార్షిక ఆదాయం రూ. 3,96,400గా చూపించిన మంత్రి, రూ.4 కోట్ల 55 లక్షల 56వేల 500లు విలువ కలిగిన భూమిని పెద్దపలకలూరు గ్రామంలో ఏ అవినీతి సొమ్ముతో కొన్నదో విడదల రజిని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదాయం లక్షల్లో ఉంటే కొనుగోలు కోట్లలో ఎలా ఉంటుందో అవినీతి అనకొండ రజిని చెప్పాలన్నారు. గుంటూరు నగరంలో కోట్లాది రూపాయలు పెట్టి ఇల్లు కొనటమేకాక కోట్లాది రూపాయిలతో ఇంటీరియర్ వర్క్స్ చేయించిందని, ఎన్నికల అధికారికి తాము ఎంత విన్నవించిన సాక్ష్యాధారాలతోసహా మా న్యాయవాది చూపించినా ఆమె ఏకపక్షంగా నామినేషన్ పత్రాలను ఆమోదించటం అత్యంత దుర్మార్గమన్నారు. దీనిపై ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయటం జరిగిందని, సరైన న్యాయం జరగకపోతే న్యాయస్థానం తలుపు తడతామని కనపర్తి హెచ్చరించారు. మద్దిరాల మ్యాని మాట్లాడుతూ చిలకలూరిపేటలో భారీగా అవినీతికి పాల్పడి, సొంత పార్టీ నేతలకే ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులు అమ్ముకున్న విడదల రజిని, నేడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు వచ్చి అవినీతి సొమ్ముతో రాజకీయం చేయాలని చూస్తోందన్నారు.

తెలుగు వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా శిఖకొల్లి అభినేష్



శిఖకొల్లి అభినేష్‌ను అభినందిస్తున్న నసీర్

గుంటూరు (తూర్పు), ఏప్రిల్ 26 : నగర టీడీపీ తూర్పు నియోజకవర్గ తెలుగు వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా శిఖకొల్లి అభినేష్ నియమితులయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అభినేష్ శుక్రవారం తూర్పు ఎన్డీఏ అభ్యర్థి నసీర్ అహ్మద్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అభినేష్ మాట్లాడుతూ తూర్పులో వైసీపీ ఓటమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ఎన్డీఏ అభ్యర్థి మహమద్ నసీర్‌కు తిరుగులేని మెజార్టీ సాధించడానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అభినేష్‌ను నసీర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు వాణిజ్య జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, టీడీపీ కార్పొరేటర్ ఈరంటి వరప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీ మహాలక్ష్మమ్మ వార్షిక మహోత్సవాలు

గుంటూరు, ఏప్రిల్ 26: శారదాకాలనీ 27వ లైనులో ఉన్న శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి 30వ వార్షిక మహోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 27 నుంచి మే ఒకటో తేదీ వరకు రోజుకో అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వాహకులు రావి వెంకటరత్నం, దుగ్గినేని మహాలక్ష్మయ్య, గొడుగులూరి సుబ్బారావు తెలిపారు. 27న అభిషేకం పూజ, 28న లక్ష మల్లెపూలతో పూజ, 29న లక్ష కనకాంబరాలతో పూజ, 30న కుంకుమపూజ, మే 1న శాంతి హోమంతో పాటు లడ్డు వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేరోజున పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. అమ్మవారి పూజా క్రతువును అర్చక స్వాములు చింతల చెరువు సదాశివశర్మ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలన్నారు.

ఎన్నికల్లో వైసీపీకి బీసీలు బుద్ధి చెప్పాలి

● పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గల్లా మాధవి

గుంటూరు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో బీసీలు వైసీపీకి బుద్ధి చెప్పాలని టీడీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గల్లా మాధవి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జరిగిన బీసీ సమావేశంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ అభ్యర్థి గల్లా మాధవి, తూర్పు అభ్యర్థి మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ బీసీలపై అనేక దాడులు జరిగాయని, బీసీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి బీసీలకు ఎలాంటి సంక్షేమం, అభివృద్ధి, సాధికారిత ఎక్కడా అందలేదని అన్నారు. బీసీలకు టీడీపీ వెన్నుదన్నుగా నిలిచిందని, బీసీ మహిళగా తనను గుర్తించి చట్టసభలకు వెళ్లేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. వైసీపీ గత ఐదేళ్లుగా బీసీల్లోని కులాలను విభజిస్తూ కేవలం వారిని ఓటు బ్యాంకుగా చూడటం దారుణమన్నారు. వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్క బీసీ బుద్ధి చెప్పాలని కూటమిని గెలిపించాలని గల్లా మాధవి విజ్ఞప్తి చేశారు.



బీసీల సమావేశంలో పెమ్మసాని, గల్లా మాధవి, నసీర్ తదితరులు

ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన వైసీపీ

ప్రజా సమస్యలను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని టీడీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గల్లా మాధవి అన్నారు. నియోజకవర్గంలోని 35వ డివిజన్‌లో పలు అపార్టుమెంట్ వాసుల ఆహ్వానం మేరకు ఆమె వారితో సమావేశమయ్యారు. పట్టాభిపురం మెయిన్ రోడ్డు, షాదీఖానా రోడ్డులో స్థానిక కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్‌తో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉన్నాయంటూ స్థానికులు పలు సమస్యలను తన దృష్టికి తెచ్చారని అన్నారు. 40 రోజుల్లో టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతానని గల్లా మాధవి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల నర్సయ్య, జనసేన జెట్టిబాబు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గల్లా మాధవి, టీడీపీ నేతలు

నాయీబ్రాహ్మణులకు అండగా ఉంటా

నాయీబ్రాహ్మణులకు అండగా ఉంటానని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారికి అన్ని విధాలా తోడ్పడతానని గల్లా మాధవి అన్నారు. టీడీపీ కార్యాలయంలో నాయీబ్రాహ్మణ పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కందుకూరి వెంకట్, మునగాటి రాజారావు, నాగరాజు, రాజ్‌కుమార్, శంకర్, శ్రీధర్, నరేశ్, వెంకటేశ్, కొమ్మూరి శ్రీధర్ పాల్గొన్నారు.

బుద్ధిమాంద్యాన్ని అధిగమించి చదువులో రాణిస్తూ....

● పదిలో 456 మార్కులు అఖిలేశ్ కైవసం



విద్యార్థి అఖిలేశ్‌ను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

గుంటూరు(విద్య),ఏప్రిల్ 26 : ఆ విద్యార్థికి పుట్టుకతోనే బుద్ధిమాంద్యం(ఆటీజం) సమస్య ఉంది. అయినా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో తనకు ఉన్న లోపాన్ని అధిగమించి చదువులో రాణిస్తున్నాడు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో 600మార్కులకుగాను 456మార్కులు సాధించి సాధారణ విద్యార్థులకు ధీటుగా నిలిచి శభాశ్ అనిపించుకున్నారు. దాచేపల్లికి చెందిన అమరేశ్వరి, రాము దంపతుల కుమారుడు మాధవ వెంకటసాయి జగన్ అఖిలేశ్ బుద్ధిమాంద్యం సమస్యలతో జన్మించారు. బాలుడికి మూడు సంవత్సరాల వయసులో సమస్యను గుర్తించిన తల్లిదండ్రులు గుంటూరుకు తీసుకువచ్చి వైద్యం చేయించారు. దీంతో తల్లిదండ్రులు నగరంలోని సాయిబాబా రోడ్డులో ఇల్లు అద్దెకు తీసుకుని ప్రత్యేక వైద్యం అందించారు. అనంతరం 1 నుంచి 5వ తరగతి వరకు ప్లేస్కూల్‌లో చేర్పించి చదివించారు. తరువాత చంద్రమౌళినగర్‌లోని భాష్యం స్కూల్‌లో 6వ తరగతిలో చేర్పించారు. అక్కడ చదివిస్తూనే ప్రత్యేకంగా స్పీచ్‌థెరపి అందించారు. దీంతో క్రమంగా విద్యార్థి చదువులో రాణించడం ప్రారంభించాడని తల్లిదండ్రులు అమరమేశ్వరి, రాము వెల్లడించారు. పాఠశాలలో చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఇంటి వద్ద తమ సహకారంతో ప్రత్యేక శిక్షణ ద్వారా పరీక్షలకు సిద్ధం అయినట్లు తల్లి అమరేశ్వరి పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన పదిలో 600 మార్కులకు గాను 456 మార్కులు సాధించాడు. చదువుతో పాటు సంగీతం, కీబోర్డు నేర్చుకున్నాడు. అంతేకాదు కంప్యూటర్ శిక్షణలోలో నైపుణ్యం సాధించాడు. ఎంపీసీ గ్రూపు ద్వారా ఉన్నత విద్యనుఅభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యమని విద్యార్థి తన మనసులోని మాటను అద్వితీయమైన భావాల ద్వారా వ్యక్తం చేశాడు.

ఎన్నికల అధికారులకు ఈవీఎంలపై సమగ్ర అవగాహన ఉండాలి : కమిషనర్



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు(కార్పొరేషన్), ఏప్రిల్ 26 : ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు ఈవీఎంల వినియోగంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ) కీర్తి చేకూరి తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు కేటాయించిన ఇంజినీరింగ్ అధికారులకు ఎన్నికల ప్రాసెస్, ఈవీఎంల నిర్వహణపై డెమో ఈవీఎంల ద్వారా శిక్షణా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్, ఆర్‌ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలు, వివి ప్యాట్‌ల పని తీరుపై ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు కమిషనింగ్, పోల్ సమయంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారం చేసేలా సిద్ధమవ్వాలన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా జీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. అలాగే ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు తప్పనిసరిగా ఎన్నికల ప్రాసెస్‌పై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు ఈవీఎంల్లో ఏ సమస్య ఎదురైనా తక్షణం పరిష్కారం చేసేలా శిక్షణ పొందాలన్నారు. శిక్షణలో ఏఆర్‌ఓ సునీల్ కుమార్, ఈఈ సుందరరామిరెడ్డి, మేనేజర్ ఎస్ఎన్ ప్రసాద్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా జైలులో తనిఖీలు



న్యాయ సహాయంపై ఖైదీలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్న టి.లీలావతి

గుంటూరు(లీగల్), ఏప్రిల్ 26 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి శుక్రవారం జిల్లా జైలులో తనిఖీలు నిర్వహించారు. తొలుత జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా జైలులో నిర్వహిస్తున్న లీగల్ సర్వీసెస్ క్లినిక్‌ను సందర్శించారు. జైలులో ఉన్న ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందించే విధానాలు, పేద ఖైదీలు న్యాయ సేవలు పొందేందుకు చట్టం ద్వారా అందుబాటులో ఉన్న విధానాల గురించి పలు సూచనలు చేశారు. జైల్లో ఒక్క ముద్దాయి కూడా న్యాయ సహాయం పొందకుండా ఉండకూడదని చెపుతూ, ప్రతి ఖైదీకి ఉచిత న్యాయ సహాయం త్వరితగతిన అందించటానికి తగు సూచనలు చేశారు. జిల్లా జైలులోని వంటశాలను పరిశీలించి దానిలో ఖైదీలకు అందించే ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. జైలు సిబ్బందికి వంట శాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియ చేశారు. జైలులోని ఖైదీలను భోజన తదితర సదుపాయాల గురించి వాకబు చేయగా వారందరు సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా ఖైదీలకు జైలులో అందిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా జైలు సిబ్బంది, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలర్ ఇల్లా మధుబాబు పాల్గొన్నారు.

రేపటి నుంచి యోగ శిక్షణ తరగతులు

గుంటూరు(విద్య), ఏప్రిల్ 26: స్థానిక గోరంట్లలోని శ్రీ వేంకటేశ్వర దేవస్థానంలో ఈనెల 28 నుంచి యోగ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు శ్రీ ఆంజనేయ ధ్యానయోగ మండలి వ్యవస్థాపకుడు కిషోర్ గురూజీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. యోగా శిక్షణలో ఆసనాలు, ప్రాణాయామం, ఆహార నియమాలు, సూర్య నమస్కారాలు, యోగభారతి వందనాలు తదితర అంశాలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 9440718208లో సంప్రదించాలని సూచించారు.

వైభవంగా రాజ్యలక్ష్మి అమ్మవారి కుంకుమ పూజ



సహస్ర నామ కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

గుంటూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీనివాసరావు పేట 60 అడుగుల రోడ్డులోని శ్రీ రాజ్యలక్ష్మి, శ్రీ గోదాదేవి సమేత శ్రీ వైకుంఠ శ్రీనివాసమూర్తి దేవాలయంలో సామూహిక సహస్ర నామ అమ్మవారి కుంకుమ పూజ వైభవంగా జరిగింది. శుక్రవారం సాయంత్రం ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ముత్తయిదువులతో ఈ కార్యక్రమాన్ని భక్తిభావంతో నిర్వహించారు. అంతకుముందు ఉదయం స్వామి వారికి స్వర్ణతోరణం అలంకరణ, అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు తోట రామకృష్ణ, సెంట్రింగ్ బాబు, తోట శంకరరావు, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, ఏప్రిల్ 26 : విద్యుత్‌లైన్‌ల నిర్వహణలో భాగంగా కొరిటపాడు మెయిన్‌రోడ్డు, నాయుడుపేట, అరండల్‌పేట మెయిన్‌రోడ్డులో శనివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈఈ ముస్తాక్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలానే లక్ష్మీపురం మెయిన్‌రోడ్డు, అన్నపూర్ణనగర్, గోరంట్ల, వెంకటేశ్వరకాలనీ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

తూర్పులో 17, పశ్చిమలో 31 నామినేషన్లు ఆమోదం

● ఆర్ఓలు కీర్తి చేకూరి, కే.రాజ్యలక్ష్మి

గుంటూరు(కార్పొరేషన్), ఏప్రిల్ 26 : గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 17, పశ్చిమ నియోజకవర్గంలో 31 నామినేషన్లు ఆమోదించుట జరిగిందని ఆయా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కీర్తి చేకూరి, కె.రాజ్యలక్ష్మి తెలిపారు. ఎన్నికల షెడ్యులు మేరకు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం నామినేషన్ల పరిశీలన జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో దాఖలైన 39 నామినేషన్లలో 12 నామినేషన్లను తిరస్కరించడం జరిగిందని తెలిపారు. 17 నామినేషన్లను ఆమోదించడం జరిగిందని కీర్తి చేకూరి అన్నారు. పశ్చిమ నియోజకవర్గానికి దాఖలైన 55 నామినేషన్లను పరిశీలించామని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సరైన ధ్రువపత్రాలు, అవసరమైన డాక్యుమెంట్స్ లేని 8 నామినేషన్లను తిరస్కరించటం జరిగిందని, 47 నామినేషన్లను ఆమోదించటం జరిగిందని తెలిపారు. 47 నామినేషన్లలో డమ్మీలుగా, అదనపు నామినేషన్ సెట్లు దాఖలు చేసిన వాటిని అభ్యర్థుల సమక్షంలోనే తిరస్కరించగా 31 మంది నామినేషన్లు ఆమోదించామని ఆర్‌ఓ రాజ్యలక్ష్మి తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవ ర్గానికి సంబంధించి 31 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఈనెల 27, 29 తేదీలలో ఉపసంహరణ అనంతరం 29న తుది జాబితా ప్రకటించటం జరుగుతుందని తెలిపారు.

4 నుంచి ఏపీ మొదటి ర్యాంకింగ్ క్యారమ్ పోటీలు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 26 : విశాఖపట్నం జిల్లా క్యారమ్ సంఘం, ఆంధ్ర రాష్ట్ర క్యారమ్ సంఘ సంయుక్త ఆధ్వర్యంలో మే 4, 5 తేదీల్లో వైజాగ్, మద్రిపాలెం, శివ శివాని స్కూల్ ప్రాంగణంలో పురుషులు, మహిళల విభాగాల్లో రాష్ట్ర మొదటి ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర సంఘ కార్యదర్శి షేక్ జలీల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఏప్రిల్ 30 సాయంత్రంలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 99511 15678 నెంబరును సంప్రదించాలని సూచించారు.

జన కేతనం ఆంధ్రజ్యోతి
10
గుంటూరు జిల్లా వార్తలు
శనివారం 27 ఏప్రిల్ 2024

175 ఆమోదం.. 53 తిరస్కరణ

- ముగిసిన లోక్‌సభ, అసెంబ్లీ నామినేషన్ల స్క్రూట్నీ

నియోజకవర్గం	నామినేషన్లు	ఆమోదించినవి	తిరస్కరించినవి
గుంటూరు లోక్‌సభ	47	34	13
అసెంబ్లీ స్థానాలు			
తాడికొండ	16	10	6
మంగళగిరి	44	42	2
పొన్నూరు	18	14	4
తెనాలి	20	14	6
ప్రత్తిపాడు	15	13	2
గుంటూరు తూర్పు	39	31	8
గుంటూరు పశ్చిమ	29	17	12

గుంటూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): గుంటూరు లోక్‌సభ, జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల నామినేషన్ల స్క్రూట్నీ ముగిసింది. శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో లోక్‌సభ స్థానానికి, ఆయా నియోజకవర్గాల్లోని ఆర్వో కారాలయాల్లో అసెంబ్లీ స్థానాలకు సంబంధించి నామినేషన్ల స్క్రూట్నీ అభ్యర్థులు, వారి ఏజంట్ల సమక్షంలో జరిగింది. గుంటూరు లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు సంబంధించి 228 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా వాటిలో 175 నామినేషన్లను అధికారులు ఆమోదించి 53 నామినేషన్లను తిరస్కరించారు. గుంటూరు లోక్‌సభ స్థానానికి 47 మంది అభ్యర్థులు 67 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రూట్నీలో 34 మంది అభ్యర్థుల నామినేషన్లు రిటర్నింగ్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి ఆమోదించారు. సక్రమంగా లేని 13 మంది అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారు. అలానే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు కలిపి 181 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 141 ఆమోదించారు. 40 తిరస్కరించారు. తెనాలి, పొన్నూరు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించి నామినేషన్లపై కొన్ని అభ్యంతరాలు రాగా మిగిలిన వాటి విషయంలో ప్రశాంతంగా స్క్రూట్నీలు ముగిశాయి.


నామినేషన్ల స్క్రూట్నీ నిర్వహిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ఆమోదం అభ్యర్థులు వీరే..


కిలారి వెంకటరోశయ్య(వైసీపీ), డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని(టీడీపీ), తెనాలి ప్రకాష్(బీఎస్పీ) నామినేషన్లను ఆమోదించారు. ఇక రిజిస్టర్ అయి గుర్తింపు లేని పార్టీల అభ్యర్థుల్లో అంబటి చలమయ్య (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), మొహమ్మద్ కాజా మొయినుద్దీన్ చిష్టిపాషా (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి), సయ్యద్ సైదా(నవరంగ్ కాంగ్రెస్ పార్టీ), రాయపూడి రాజేష్ విజయకుమార్ (ఇండియన్ లేబర్ పార్టీ-అంబేడ్కర్ పూలే), బొమ్మసాని ముత్యాలరావు (ఆల్ పీపుల్స్ పార్టీ), విష్ణురెడ్డి లంకిరెడ్డి(బెంగళూరు నవనిర్మాణపార్టీ), జంగాల అజయ్‌కుమార్ (సీపీఐ), అమర్తలూరి వెంకటేశ్వరరావు (మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా -యూనైటెడ్), సముద్రాల చిన్నకోటయ్య (జై భీంరావ్ భారత్ పార్టీ), శివారెడ్డి యెంద్రెడ్డి(నవతరం పార్టీ), ఉమర్ బాషా షేక్(జనసహాయక శక్తి), ఈమని చంద్రశేఖర్‌రావు (నవోదయం), హరి వెంటక సతీష్ కుర్నాల (జై భారత్ నేషనల్ పార్టీ), పఠాన్ ఖాజా (తెలుగు రాజాధికార సమితి), బూరగ రత్నం(లోక్ తాంత్రిక్ జనతాదళ్), శిఖ కొల్లి హేమ గౌరీశంకర్(జాతీయ జనసేన), రతన్ రాజు చల్లపల్లి (విడుతలై చిరుతైగల్ కచ్చి). ఇండిపెండెంట్ అభ్యర్థుల్లో దండెం రత్నం, గాయత్రి ఆదిపూడి, శ్రీకృష్ణ అక్కిశెట్టి, షేక్ అస్లం అక్తర్, కాసు ఎసురెడ్డి, బోయపాటి వెంకటరమణ, షేక్ కాజావలి, శ్రీనివాసరావు పాలకాయల, కన్నెబోయని వంశీకృష్ణ యాదవ్, పిల్లి బాబురావు, వెంటకశివ రామరాంజనేయులు వంకాయలపాటి, మాదవరపు నాగరాజు, అశోక్ ఆనంద్ గాలి, శివపార్వతి నామినేషన్లను ఆమోదించారు.

ఆరుగురి.. అరంగేట్రం

- ప్రధాన పార్టీల నుంచి ఎన్నికల బరిలో కొత్త ముఖాలు
- టీడీపీ నుంచి ఒకరు... వైసీపీ నుంచి ఐదుగురు

గుంటూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగి ప్రత్యర్థులపై నెగ్గి అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఆయా అభ్యర్థులు ఉవ్విళ్లూరుతున్నారు. గుంటూరు జిల్లాలోని ఒక లోక్‌సభ, 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ తరపున పోటీ చేస్తున్న వారిలో చాలామందికి ఇవే ప్రథమ ఎన్నికలు. గుంటూరు లోక్‌సభ స్థానం నుంచి టీడీపీ తరుపున డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బరిలో నిలిచారు. ఆయన ప్రత్యక్షంగా పోటీ చేయడం ఇదే ప్రప్రథమం. 2014, 19లో నరసరావుపేట ఎంపీ సీటు కోసం ప్రయత్నించి నప్పటికీ సాధ్యపడలేదు. ఈసారి చంద్రబాబుని మెప్పించి ఒప్పించి సాధిం చారు. టిక్కెట్ పొందిన రోజు నుంచే ఆయన తనదైన శైలిలో గ్రౌండ్‌వర్కు చేసుకొంటూ దూసుకుపోతున్నారు. పెమ్మసాని ఎంపీ అభ్యర్థిగా రావడంతో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులకు కొండంత బలం వచ్చినట్లు అయింది. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి నూరి ఫాతిమాకు ఇవే తొలి ఎన్నికలు. తన తండ్రి ముస్తఫాకు వారసురాలుగా వచ్చారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి రాజకీయాలకు కొత్త. ఆమె భర్త రామచంద్రరావు రియల్‌ఎస్టేట్ వ్యాపారిగా సుపరిచితుడు. ప్రత్తిపాడులో వైసీపీ అభ్యర్థి బాలసాని కిరణ్‌కు ఇవే తొలి ఎన్నికలు. పొన్నూరులో మంత్రి అంబటి రాంబాబు సోదరుడు అంబటి మురళీకృష్ణకు సీటు ఇచ్చింది. తొలిసారి ఆయన తన అదృష్టాన్ని పరీక్షించుకొంటున్నారు. మంగళగిరిలో వైసీపీ మరోసారి కొత్త అభ్యర్థి మురుగుడు లావణ్యని బరిలోకి దింపింది. ఆమెరాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చారు.

35 ఏళ్ల పాటు వారసులే


ఆలపాటి వెంకట్రామయ్య | దొడ్డపనేని ఇందిర | గోగినేని ఉమ

తెనాలి అర్బన్, ఏప్రిల్ 26: తెనాలి అసెంబ్లీ నియోజకవర్గంలో 35 ఏళ్ల పాటు అధికారం తండ్రి, కుమార్తె, మనవమరాలికి ప్రజలు కట్టబెట్టారు. నియోజకవర్గం చరిత్ర పరిశీలిస్తే ఎన్నికలు మొదలైన 1952 నుంచి 1982 వరకు ఆలపాటి వెంకట్రామయ్య మూడుసార్లు, ఆయన కుమార్తె దొడ్డపనేని ఇందిర మూడు పర్యాయాలు, ఆలపాటి మనుమరాలు గోగినేని ఉమ ఒకసారి గెలిచారు. 1952, 1955, 1962లో వెంకట్రామయ్య 1967, 1972, 1978లో ఇందిర, 1999లో ఉమ విజయం సాధించారు. కేఎల్పీ సీపీఐ అభ్యర్థులు రావి సత్యనారాయణ, రావి అమ్మయ్యలను వెంకట్రామయ్య ఓడించారు. 1967లో కాంగ్రెస్ టికెట్‌తో గెలిచిన ఇందిర 1972, 1977లో కాంగ్రెస్ టికెట్ ఇవ్వలేదు. దీంతో ఆమె ఒకసారి స్వతంత్ర అభ్యర్థిగా, మరోసారి జనతాపార్టీ అభ్యర్థిగా పోటీచేసి కాం గ్రెస్ అభ్యర్థి నన్నపనేని వెంకట్రావును ఓడించారు. వెంకట్రామయ్య మనుమరాలు, ఇందిర కుమార్తె అయిన గోగినేని ఉమ ఆనాటి కాంగ్రెస్ దిగ్గజం కొణిజేటి రోశయ్యను ఓడించి సంచలనం సృష్టించారు. 1967లో దొడ్డపనేని ఇందిరకు వచ్చిన మెజార్టీ 32335 ఇప్పటివరకు ఎవరూ అధిగమించలేదు.

నిస్వార్థ నేత.. కోలా సుబ్బారెడ్డి

- ప్రాణమిత్రుడు కాసు బ్రహ్మానందరెడ్డిపై పోటీచేసి గెలిచిన కమ్యూనిస్టు యోధుడు


కోలా సుబ్బారెడ్డి, కూతురు భానుమతి

మాచర్లటౌన్, ఏప్రిల్ 26: రాటుతేలిన రాజకీయ జీవితం కోలా సుబ్బారెడ్డిది. 1942 ఆగస్టులో క్విట్ ఉద్యమంలో పాల్గొని కాంగ్రెస్ కార్యకర్తగా కదలూరు, తంజావూరు జైలు కెళ్లి రెండు సంవత్సరాల పాటు మోటూరు హనుమంతరావు, చంద్ర రాజేశ్వరరావు, మాజీ రాష్ట్రపతి ఆర్ వెంకట్రామన్‌తో సాన్నిహిత్యం పెరిగింది. జైలు నుంచి రాగానే కమ్యూనిస్టుగా మారిపోయారు. తెలంగాణా సాయుధ పోరాటంలో పాల్గొని అజ్ఞాత వాసం గడిపిన వారే కోలా సుబ్బారెడ్డి. గుంటూరులోని టౌన్ స్కూల్‌లో చదువుకున్నారు. 1952 సాధారణ ఎన్నికల్లో మాచర్ల గురజాలను కలిపి పల్నాడు నియోజకవర్గంగా పిలిచేవారు. ఆ ఎన్నికల్లో కాసు బ్రహ్మానందారెడ్డిపై పోటీ చేసి కమ్యూనిస్టు అభ్యర్థిగా కోలా సుబ్బారెడ్డి మంచి మెజార్టీతో గెలిచారు. ఈయన తామ్రపత్ర గ్రహీత.. స్వాతంత్ర్య సమర యోధుల పింఛన్ తిరస్కరించిన త్యాగశీలి సుబ్బారెడ్డి. 1917 సెప్టెంబర్‌లో దాచేపల్లిలో జన్మించారు. అనేక భూపోరాటాలు చేసి గ్రామీణుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. ప్రస్తుతం దాచేపల్లిలో వున్న జిల్లా పరిషత్ హైస్కూల్, జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌కు సుమారుగా 18 ఎకరాల పొలాన్ని ఉచితంగా అందచేశారు. సుబ్బారెడ్డికి ఐదుగురు సంతానం. వారిలో ఒకరైన రెంటచింతలకు చెందిన మోదుగు భానుమతి ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ అప్పట్లో కక్ష లుండేవి కావని, ఎడ్లబండి మీద వెళ్లి ప్రచారం చేశారని ఎన్నికల ఖర్చు రూ.250కు మించలేదని తమ తల్లిదండ్రులు చెప్పే వారన్నారు. మా నాన్నపై బ్రహ్మానందరెడ్డి ఓడిపోయినా పింఛన్ విషయంలో చొరవ తీసుకుని ఇప్పించారని, అప్పుడు నేతల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలకు ఇదే నిదర్శనమన్నారు. సుబ్బారెడ్డి 1992 డిసెంబర్ 5న మృతి చెందగా భార్య చెన్నమ్మ 2016 ఆగస్టులో మృతి చెందారు. మాచర్ల నుంచి కమ్యూనిస్టు పార్టీ తరఫున ఇద్దరు ఎమ్మెల్యేలు అసెంబ్లీలోకి అడుగు పెట్టగా వారిలో సుబ్బారెడ్డితో పాటు 1955 ఎన్నికల్లో గెలిచిన మందపాటి నాగిరెడ్డి మరొకరు.

30న తెనాలికి చంద్రబాబు

- సుల్తానాబాద్ నుంచి రోడ్ షో
- మార్కెట్ సెంటర్‌లో బహిరంగ సభ



సమావేశంలో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్, పక్కన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

తెనాలి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు మంగళవారం తెనాలి వస్తున్నట్లు జనసేన పీఏసీ చైర్మన్, తెనాలి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తెలిపారు. శుక్రవారం ఆయన తన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో చంద్రబాబు పర్యటన వివరాలను తెలిపారు. హెలికాప్టర్‌లో సుల్తానాబాద్‌లో దిగిన అనంతరం అక్కడి నుంచి చెంచుపేట, మారీస్‌పేట మీదుగా జరిగే రోడ్ షోలో చంద్రబాబు పాల్గొంటారన్నారు. అనంతరం అదే రోజు సాయంత్రం మార్కెట్ సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో మాట్లాడతారని చెప్పారు. ఇటీవల పవన్‌కల్యాణ్ పర్యటనను విజయవంతం చేసినట్లే చంద్రబాబు కార్యక్రమాన్ని కూడా రెట్టింపు ఉత్సాహంతో విజయవంతం చేయాలని జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులను, అభిమానులను కోరారు. మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో చర్చించి చంద్రబాబు పర్యటన కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న అనేక అంశాలపై చంద్రబాబుకు అవగాహన ఉందని, ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక తెనాలికి పూర్వవైభవాన్ని తీసుకొస్తారన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు తాడిబోయిన హరిప్రసాద్, మమ్మద్ ఖుద్దూస్, బీజేపీ జిల్లా నాయకుడు పాటిబండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తక్షణ పోలీసింగ్.. సమర్ధ యాప్

- రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించిన బాపట్ల ఎస్పీ
- ఎస్పీని అభినందించిన సీఈవో


సమర్ధ్ మొబైల్‌యాప్ గురించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు వివరిస్తున్న బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్ల, ఏప్రిల్ 26: ఎన్నికల్లో క్విక్ పోలీసింగ్‌కి సమర్ధ్ మొబైల్‌యాప్‌ను రూపొందించినట్లు బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనాకు వివరించారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి బాపట్ల జిల్లాలో ఉపయోగిస్తున్న సమర్ధ్ మొబైల్ యాప్ విశేషాలను ఎస్పీ వివరించారు. ఈ యాప్‌ను ఈనెల 22వ తేదీ నుంచి జిల్లాలో వినియోగిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా పోలీసు అధికారులు డైరెక్ట్‌గా కాల్ చేయవచ్చని ఒక నోటిఫికేషన్ ద్వారా జిల్లాలో 2వేలమంది పోలీసులకు ఒకేసారి ఆదేశాలు జారీ చేయవచ్చుఅని తెలిపారు. మొబైల్‌కి ఇంటర్నెట్ సిగ్నల్ లేకపోయిన నోటిఫికేషన్ ద్వారా వారికి సమాచారం అందుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించి వచ్చే పిటిషన్‌లను సంబంధిత పోలీసు అధికారులకు యాప్ ద్వారా పంపి ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షించవచ్చు అని తెలిపారు. మొత్తం జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది వివరాలు మొబైల్ నెంబర్స్‌యాప్ నందు పొందుపర్చారని, తద్వారా పోలీసు అధికారులు, సిబ్బంది రియల్ టైమ్, లోకేషన్ ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాలను గుర్తించటానికి యాప్ నుంచి నేరుగా కంట్రోల్‌రూమ్‌కు కాల్ చేయటానికి సమస్యాత్మక ప్రాంతాలకు తక్షణమే పోలీసు బలగాలను చేరుకోవటానికి ఈ యాప్ పనిచేస్తుందని సీఈవో ముకేష్‌కుమార్ మీనాకు ఎస్పీ వివరించారు. అన్ని జిల్లాల ఎస్పీలు, సీపీలు, సెక్టార్ ఆఫీసర్‌లు వినియోగించాలని చెప్పారు. యాప్ ను అభివృద్ధి పరిచి ప్రయోగాత్మకంగా విని యోగిస్తున్న బాపట్ల ఎస్పీని సీఈవో అభి నందించారు. కార్యక్రమంలో అదనపు సీఈవోలు పి.కోటేశ్వరరావు, ఎం ఎస్ హరీంద్రప్రసాద్, బాప ట్ల ఐటీ కోర్ ఎస్ఐ నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించండి

- తెనాలిలో పోలీస్ అధికారులతో ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి

తెనాలి రూరల్, ఏప్రిల్ 26: ఎన్నికల విధుల్లో పోలీసులు నిస్పక్షపాతంగా వ్యవహరించాలి.. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే తెలుసుకుని వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టండి.. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రణాళికతో ముందుకు సాగాలని ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి అన్నారు. శుక్రవారం తెనాలి డీఎస్పీ కార్యాలయానికి విచ్చేసి ఆయన ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు చేపట్టాల్సిన విధి విధానాలపై తెనాలి డివిజన్‌లోని పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలను తూచాతప్పకుండా అమలు చేయాలన్నారు. ఎవరైనా సరే నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించవద్దన్నారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పట్టణ, గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో సీసీకెమెరాలు, భద్రతా అంశాలపై చేపట్టాల్సిన పలు సూచనలను ఆయన వివరించారు. ఎన్నికల ప్రచారం చేసే వారు ముందస్తుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో పర్మిషన్ తీసుకునేలా చూడాలన్నారు. మైక్ అనౌన్స్‌మెంట్స్ ప్రచార కార్యక్రమాలు సమయపాలన తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పట్టణ, గ్రామాల్లో ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన పెంచాలని, ఎన్నికల సజావుగా జరిపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఐజీ ఆదేశించారు. డీఎస్పీ, పట్టణ, రూరల్ సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ యూనిట్లపై కసరత్తు

- 16 మంది కంటే ఎక్కువ ఉంటే రెండో బ్యాలెట్ యూనిట్ అవసరం
- తాడికొండ, పొన్నూరు, తెనాలి, ప్రత్తిపాడుకు ఒక యూనిట్ చాలు
- నామినేషన్ల ఉపసంహరణల బట్టి మిగతా నియోజకవర్గాల భవితవ్యం

గుంటూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో అభ్యర్థులు, ఓటర్లు బ్యాలెట్ యూనిట్లపై దృష్టి సారిస్తున్నారు. నామినేషన్ల స్క్రూటినీ ముగిసిన నేపథ్యంలో నిబంధనలకు అనుగుణంగా లేని కొన్నింటిని తిరస్కరించారు. దీంతో ఒక్క బ్యాలెట్ యూనిట్‌తో పోలింగ్ నిర్వహించే నియోజకవర్గాలపై కొంత స్పష్టత వచ్చింది. తాడికొండ, పొన్నూరు, తెనాలి, ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆమోదించిన నామినేషన్లు 15 కంటే తక్కువ ఉన్నందున వాటిల్లో ఒక్క బ్యాలెట్ యూనిట్‌తో పోలింగ్ నిర్వహిస్తారు. గుంటూరు పార్లమెంట్, మంగళగిరి, గుంటూరు తూర్పు, పశ్చిమలో ఇంకా అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున పోలింగ్‌కు ఈవీఎంలలో ఎన్ని బ్యాలెట్ యూనిట్లు వినియోగించాలన్న దానిపై స్పష్టత లేదు. సోమవారం సాయంత్రానికి నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియనున్న నేపథ్యంలో ఆ సమయానికి అంత తేలిపోతుంది.


ఈవీఎంలోని బ్యాలెట్ యూనిట్‌లో గరిష్టంగా 16 మంది పేర్లు మాత్రమే పడతాయి. ఇందులో ఒకటి నోటాకి కేటాయిస్తే 15 మంది అభ్యర్థుల పేర్లతో బ్యాలెట్ పేపర్‌ని ముద్రించి బ్యాలెట్ యూనిట్‌లో చేరుస్తారు. 16 మంది కంటే ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కూడా బరిలో నిలిస్తే రెండో బ్యాలెట్ యూనిట్‌ని లింక్ చేయాల్సి ఉంటుంది. 32 మంది అభ్యర్థులు దాటితే మూడో బ్యాలెట్ యూనిట్‌ని లింక్ చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. ఒక ఈవీఎంలో 64 మంది అభ్యర్థులకు మించి బ్యాలెట్ యూనిట్లను చేర్చలేరు. కాగా 2000 మంది మాత్రమే ఒక ఈవీఎంలో ఓటు వేయగలరు.

వీటిని పరిగణనలోకి తీసుకొంటే గుంటూరు లోక్‌సభ స్థానానికి ఇంకా 34 మంది బరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ రోజున గడువు ముగిసే సమయానికి అభ్యర్థుల సంఖ్య 16 కంటే తగ్గితే ఒక బ్యాలెట్ యూనిట్, 16 నుంచి 32 మధ్యన ఉంటే రెండో బ్యాలెట్ యూనిట్, 32 దాటితే మూడో బ్యాలెట్ యూనిట్‌తో పోలింగ్ నిర్వహించాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇది ఎంతో శ్రమతో కూడుకొన్న వ్యవహారం అవుతుంది. అత్యధికంగా మంగళగిరిలో 42 మంది అభ్యర్థులు నామినేషన్ల పరిశీలన అనంతరం బరిలో ఉన్నారు. ఇదే సంఖ్య కొనసాగితే మూడు బ్యాలెట్ యూనిట్‌లు ఆ నియోజకవర్గంలో పోలింగ్‌కు అవసరమౌతాయి. గుంటూరు పశ్చిమలో ప్రస్తుతానికి 31 మంది బరిలో ఉన్నారు. ఇక్కడ రెండు బ్యాలెట్ యూనిట్లతో పోలింగ్ నిర్వహించాల్సిన పరిస్థితి రావొచ్చు. గుంటూరు తూర్పులో 17మంది ఉన్నారు. వీరిలో ఇద్దరు ఉపసంహరించుకొంటే ఒక్క బ్యాలెట్ యూనిట్‌తోనే ఈవీఎంలలో పోలింగ్ నిర్వహించ వచ్చు. బ్యాలెట్ యూనిట్‌లు ఒకటి కంటే ఎక్కువ పెరిగే కొద్దీ ఓటర్లకు కూడా అయోమయంగా మారుతుంది. తాము ఓటు వేయదలిచిన అభ్యర్థి పేరు ఏ బ్యాలెట్ యూనిట్‌లో ఉందో వరుస క్రమంలో వెతుక్కోవాలి. ఇది ఎక్కువ పోలింగ్ సమయానికి కూడా దారి తీయొచ్చు.

గురజాల బరిలో.. పురుషులే

- ఇప్పటికి 12సార్లు ఎన్నికలు
- అత్యధికంగా ఏడవసారి బరిలో యరపతినేని

100 Gurajala Assembly Constituency



పిడుగురాళ్ల, ఏప్రిల్ 26: పల్నాడులో రాజకీయ చైతన్యం కలిగిన గురజాలకు ఓ ప్రత్యేకత వుంది. పల్నాడు చరిత్రకు గురజాలకు అవినాభావ సంబంధం వుంది. 800 ఏళ్ల చరిత్ర కలిగిన పల్నాడుకు 1952లో దేశవ్యాప్తంగా జరిగిన సాధారణ ఎన్నికలలో గురజాల, మాచర్ల కలిపి పల్నాడు నియోజకవర్గంగా వుండేది. 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణతో 1955లో గురజాల అసెంబ్లీ స్థానం ఏర్పాటైంది. 1955లో గురజాల అసెంబ్లీ స్థానానికి మొట్టమొదట ఎన్నికలు జరుగగా 2019తో కలుపుకొని మొత్తం 12సార్లు ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో పురుషులు మాత్రమే పోటీ చేయగా ఒక్కసారి కూడా మహిళలు పోటీ చేసిన దాఖలాలు లేవు. వచ్చే మే నెల 13న జరుగనున్న ఎన్నికలతో 13వ సారి గురజాలకు ఎన్నికలు జరుగనున్నాయి. 1955లో మొట్టమొదటి ఎన్నికలలో క్రిష్‌కార్ లోక్‌పార్టీ తరుపున మండవ బాపయ్య చౌదరి, సీపీఐ తరపున కోలా సుబ్బారెడ్డి పోటీ చేయగా మండల బాపయ్య చౌదరి గెలుపొందారు. 1962లో కాంగ్రెస్ తరుపున కొత్త వెంకటేశ్వర్లు, సీపీఐ తరపున కోలా సుబ్బారెడ్డి పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి కొత్త వెంకటేశ్వర్లు గెలుపొందారు. 1967లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున కొత్త వెంకటేశ్వర్లు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా సీఎం గడిపూడి పోటీ చేయగా కొత్త వెంకటేశ్వర్లు గెలుపొందారు. 1972లో జరిగిన ఎన్నికల్లో సీపీఐ తరపున మందపాటి నాగిరెడ్డి, కాంగ్రెస్ తరపున కొత్త వెంకటేశ్వర్లు తలపడగా సీపీఐ అభ్యర్థి మందపాటి నాగిరెడ్డి గెలుపొందారు. 1978లో కాంగ్రెస్(ఐ) తరుపున గడిపూడి మల్లిఖార్జునరావు, సీపీఐ తరపున మందపాటి నాగిరెడ్డి, జనతా పార్టీ తరుపున మహ్మద్ మొహిద్దీన్‌లు పోటీ పడగా కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి గడిపూడి మల్లికార్జునరావు గెలుపొందారు. 1983లో టీడీపీ ఆవిర్భావం తరువాత జరిగిన ఎన్నికల్లో టీడీపీ తరపున జూలకంటి నాగిరెడ్డి, కాంగ్రెస్ తరుపున కాసు వెంకట కృష్ణారెడ్డి పోటీపడగా టీడీపీ అభ్యర్థి జూలకంటి నాగిరెడ్డి గెలుపొందారు. 1985లో జరిగిన మధ్యంతర ఎన్నికలలో టీడీపీ తరపున ముత్యం అంకిరెడ్డి, కాంగ్రెస్ తరపున కాయితి వెంకట నర్సిరెడ్డిలు పోటీపడగా టీడీపీ అభ్యర్థి ముత్యం అంకిరెడ్డి గెలుపొందారు. 1989లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున కాయితి వెంకట నర్సిరెడ్డి, టీడీపీ తరపున రాచమడుగు (అనుమోలుశెట్టి) సాంబశివరావు పోటీపడగా కాంగ్రెస్ అభ్యర్థి కాయితి వెంకట నర్సిరెడ్డి గెలుపొందారు. 1994లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ తరపున యరపతినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ తరపున కనకం రమేష్ చంద్రదత్ తలపడగా టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికలలో టీడీపీ అభ్యర్థిగా యరపతినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జంగా కృష్ణమూర్తి పోటీలో నిలవగా కాంగ్రెస్ అభ్యర్థి జంగా కృష్ణమూర్తి గెలుపొందారు. 2004లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ తరపున యరపతినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ తరపున జంగా కృష్ణమూర్తి పోటీపడగా జంగా కృష్ణమూర్తి గెలుపొందారు. 2009లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ తరపున యరపతినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ తరపున ఆలా వెంకటేశ్వర్లు, ప్రజారాజ్యం పార్టీ తరపున గుర్రం గోపిశ్రీధర్ తలపడగా టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ తరపున యరపతినేని శ్రీనివాసరావు, వైసీపీ తరుపున జంగా కృష్ణమూర్తి పోటీ పడగా టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు గెలుపొందారు. 2019 ఎన్నికల్లో టీడీపీ తరపున యరపతినేని శ్రీనివాసరావు, వైసీపీ తరపున కాసు మహేష్‌రెడ్డి, జనసేన పార్టీ తరపున చింతలపూడి శ్రీనివాసరావులు పోటీ పడగా కాసు మహేష్‌రెడ్డి గెలుపొందారు. గురజాల నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఇప్పటికి 13 సార్లు ఎన్నికలు జరిగాయి. టీడీపీ అభ్యర్థిగా 1994 నుంచి ఇప్పటి వరకు ఏడుసార్లు యరపతినేని శ్రీనివాసరావు పోటీచేయగా 1994, 2009, 2014లో గెలుపొందారు. జంగా కృష్ణమూర్తి 1999, 2004లో గెలుపొందారు. త్వరలో జరుగనున్న 2024 ఎన్నికల్లో ప్రధాన పార్టీల తరపున యరపతినేని శ్రీనివాసరావు, కాసు మహేష్‌రెడ్డిలు మరలా తలపడనుండగా విజయం ఎవరిని వరించనుందో ఓటరు మహాశయులకే ఎరుక.

నేడు లోకేశ్ రచ్చబండ వివరాలు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 26: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు మంగళగిరి మండలం పెదవడ్లపూడి, సాయంత్రం 5:30 గంటలకు పట్టణంలోని 10, 11, 14 వార్డులకు సంబంధించి షరాబ్ బజారులో, 5, 6 వార్డులకు సంబంధించి ఇందిరానగర్‌లో జరిగే రచ్చబండ కార్యక్రమాల్లో లోకేశ్ పాల్గొంటారని టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు దామర్ల రాజు, తోట పార్థసారధి తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 26: విద్యుత్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు డీఈఈ అక్కల సత్యనారాయణ తెలియజేశారు. మంగళగిరి మండలం నూతక్కి, రామచంద్రాపురం, పెదవడ్లపూడి, కాజ, తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామాల్లో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు, నవులూరు మక్కెవారిపేట, గోలివారితోట, బాపనయ్యనగర్, ఈఎస్ఆర్ గార్డెన్స్, టిడ్కో సముదాయాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

తాడేపల్లి పట్టణంలో..

తాడేపల్లి టౌన్, ఏప్రిల్ 26: తాడేపల్లి పట్టణంలో విద్యుత్‌లైన్ల అత్యవసర మరమ్మతుల నిమిత్తం 27వ తేదీన అనగా శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నులకపేట, పివి నగర్, రాజీవ్‌కాలనీ, జగ్జీవన్‌రావు కాలనీ, ఇస్లాంపేట, ప్రకాష్‌నగర్, ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈఈ అక్కల సత్యనారాయణ తెలిపారు.

పెదపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో..

దుగ్గిరాల, ఏప్రిల్ 26: మండలంలోని పెదపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ నిలిపివేస్తున్నట్లు ఏఈఈ సత్యనారాయణ శుక్రవారం సాయంత్రం తెలిపారు. విద్యుత్ మరమ్మతులు, చెట్లకొమ్మల తొలగింపునకుగానూ, సరఫరా నిలిపివేస్తున్నామని, రేవేంద్రపాడు, శృంగారపురం, తుమ్మపూడి, పేరుకలపూడి, చినపాలెం, పెదకొండూరు గొడవర్రు గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్‌కు సైతం అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మంగళగిరిలో ఐదు నామినేషన్లు తిరస్కరణ

● బరిలో నిలిచిన 42 మంది అభ్యర్థులు

● నామినేషన్ల ఉపసంహరణకు 29 వరకు గడువు



నామినేషన్ల పరిశీలనలో మాట్లాడుతున్న ఆర్వో రాజకుమారి, పాల్గొన్న ఎన్నికల పరిశీలకుడు నీరజ్‌కుమార్

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 26: మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 44 మంది అభ్యర్థుల నుంచి 76 నామినేషన్లు దాఖలయ్యాయి. మంగళగిరి ఎంటీఎంసీ భవనంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శుక్రవారం అధికారులు నామినేషన్ల పరిశీలన నిర్వహించారు. నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, ప్రతిపాదకులు, అభ్యర్థి ఆమోదించిన వ్యక్తుల సమక్షంలో పరిశీలన చేపట్టారు. పరిశీలన అనంతరం ఐదు నామినేషన్లను తిరస్కరించినట్టు జాయింట్ కలెక్టరు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజకుమారి తెలిపారు. 71 నామినేషన్లను ఆమోదించగా, 42 అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులుగా గుర్తించినట్టు వెల్లడించారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నీరజ్‌కుమార్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రాధానాథ్ పురోహిత్ నామినేషన్ల పరిశీలనను పర్యవేక్షించారు. కాగా, నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 29వ తేదీ వరకు గడువు ఉంది.

ప్రత్తిపాడు బరిలో 13 మంది అభ్యర్థులు

ప్రత్తిపాడు, ఏప్రిల్ 26 : ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 13 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను అంగీకరించినట్లు ప్రత్తిపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీకర్ తెలిపారు. 30 సెట్లు నామినేషన్ దాఖలు చేయగా 13 మంది అభ్యర్థుల పేర్లు విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ కొరివి వినయ్‌కుమార్, వైసీపీ బలసాకి కిరణ్‌కుమార్, టీడీపీ బూర్ల రామాంజనేయులు, బీఎస్పీ గూండాబత్తిని మురళీధర్, జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా పల్లపాటి నవీన్, తదితరుల పేర్లను జాబితాలో పొందుపర్చారు.

తాడికొండలో 6 నామినేషన్ల తిరస్కరణ

తాడికొండ, ఏప్రిల్ 26: నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా దాఖలు చేసిన ఆరుగురి నామినేషన్లు తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం గంగరాజు తెలిపారు. నామినేషన్ల పర్వం ముగియటంతో శుక్రవారం నామినేషన్ల స్క్రూట్నీ చేపట్టారు. 16 మంది అభ్యర్థులు 23 సెట్లను దాఖలు చేశారు. వీరిలో స్వతంత్ర్య అభ్యర్థులైన కొప్పుల దివ్యవాణి, గంజి సుజని, గొడవర్తి ప్రసన్నకుమార్‌ల నామినేషన్ పత్రాల్లో, అఫిడవిట్‌లో సరియైన సంతకాలు పెట్టకపోవటం వల్ల తిరస్కరించినట్లు తెలిపారు. పిరమిడ్ పార్టీ నామినేషన్ దాఖలు చేసిన తాళ్లూరు నాగరాజు నామినేషన్ పత్రాల్లో ప్రపోజల్స్‌లో ఒకరి సంతకం లేకపోవటంతో తిరస్కరించినట్లు తెలియజేశారు.

1383 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, ఏప్రిల్ 26: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో శుక్రవారం జరిగిన వేలంలో 1383 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు, కాయ ఒకేధరలు పలికాయి. క్వింటాల్ కనిష్ఠ ధర రూ.12,000 గరిష్ఠధర రూ.15,000 మోడల్‌ధర రూ.13,391 పలికాయి.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

దుగ్గిరాల, ఏప్రిల్ 26: మోరంపూడికి చెందిన గొర్నేని సూర్యనారాయణ రెండ్రోజులుగా కనిపించడంలేదని భార్య సుజాత ఫిర్యాదు మేరకు దుగ్గిరాల పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుంటూరు ఎస్‌వీఎన్ కాలనీలో ఉంటూ పేరేచర్లలోని జోసిల్ కంపెనీలో పనిచేస్తున్నాడని, 24వ తేదీ బుధవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని చెప్పారు. సూర్యనారాయణ వయస్సు 45 సంవత్సరాలు ఉంటుందని ఆ చూకీ తెలిసిన వారు దుగ్గిరాల పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలని పోలీసులు కోరారు.

వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యం నిర్వీర్యం

● వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడాలి

● ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్

తాడికొండ, ఏప్రిల్ 26: వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యం నిర్వీర్యమైందని ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి తాడికొండ మండలం రావెల గ్రామంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వ్యవస్థలను, అన్ని రంగాలను కుదేలు చేసిన జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి పాటుపడకుండా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. దళితులపై దాడులు చేయడమే కాకుండా వారిపైనే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి ప్రపంచం మొత్తం ఛీ అనేలా చేశాడన్నారు. తాడికొండ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని వీధుల్లో టీడీపీ హయంలోనే సీసీ రోడ్లు వేశారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపు చారిత్రక అవసరం అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా పింఛన్లు, గృహనిర్మాణ పథకాలు, డ్వాక్రా రుణాలు, చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లి కానుకలు, వ్యవసాయ పనిముట్లు, అందించామన్నారు. రాజధాని అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమ పథకాలు అమలు జరగాలన్నా చంద్రబాబునాయుడు మళ్లీ సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దగ్గుమల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కొమ్మినేని రామచంద్రరావు, మేకల లక్ష్మీనారాయణ, కొమ్మినేని పున్నారావు, తొండపు గుణవర్ధన్‌రావు, పల్లా కోటేశ్వరరావు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బేతపూడి విజయ్‌శేఖర్, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం మండలం గుండాలపాడు గ్రామంలో చేరికలు

ఫిరంగిపురం, ఏప్రిల్ 26: వైసీపీ ప్రభుత్వం చేసే దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడాలని తెనాలి శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని గుండాలపాడు గ్రామంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 50 మంది నాయకులకు టీడీపీ కండువాలు కప్పి సాదరంగా శ్రావణ్ కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిష్టీనాకు ఇంకా రెండు సంవత్సరాలు పదవీ కాలం ఉన్నప్పటికీ వైసీపీ దుర్మార్గపు పాలనను చూడలేక టీడీపీలో చేరారని ఆయన తెలిపారు. అంతేగాక అమరావతిలో రాజధాని కోసం ఆ ప్రాంత రైతులు తమ భూములను ప్రభుత్వానికి ఇస్తే కనీసం కౌలు కూడా ఇవ్వలేని దుస్థితి ఉందన్నారు. రాజధాని రైతులను హింసించటం, దౌర్జన్యం చేయటం, అక్రమ అరెస్టులు చేసి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. విధ్వంస పాలన, అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని ఆయన కోరారు. కత్తెర సురేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు నచ్చకే తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. గ్రామంలో వైసీపీ కన్వీనర్ కొల్లి వసంతరావు, షేక్ సైదా, మేళం ప్రకాష్, వంశీ, కొల్లి కృష్ణ, నాగరాజు, మెంతుల ప్రభులు చేరటంతో గ్రామంలో టీడీపీకి తిరుగులేని మెజార్టీతో ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి కంభం పెదబాబు, టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొత్తపల్లి కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆళ్ళ కృష్ణమూర్తి, మండల టీడీపీ అధ్యక్షుడు మండవ నరసింహారావు, ఎంపీటీసీ కట్టా ప్రసాదు, సర్పంచ్ కాంద్రు దాసయ్య, మార్కెటింగ్ యార్డు మాజీ ఛైర్మన్ మహమ్మద్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



గుండాలపాడులో టీడీపీలో చేరిన నాయకులతో తెనాలి శ్రావణ్‌కుమార్

విశ్వసనీయత, నైతిక విలువల్లేని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి

● మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడుగుతమన్నారు

● కేంద్ర పథకాలను తనే ఇస్తున్నట్టు అబద్ధపు ప్రచారం

● నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ బ్రహ్మయ్య

తుళ్లూరు, ఏప్రిల్ 26: విశ్వసనీయత, నైతిక విలువల్లేని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని పెదపరిమి గ్రామంలో బీసీ కాలనీలో సూపర్‌సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కూటమి ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ బీజేపీ నేతలు కార్యకర్తలు ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాల వివరాలు కలిగిన కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ 2019 ఎన్నికల సందర్భంగా సంపూర్ణ మద్యపాన నిషేధం చేసి ఆ తరువాత 2024 జరిగే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని చెప్పిన సీఎం జగన్‌రెడ్డి రాష్ట్రంలో నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల జీవితాలను నాశనం చేశాడని ధ్వజమెత్తారు. అలివికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత అరాచకం, విధ్వంసం, కబ్జాలు, దోపిడీలతో ప్రజల జీవితాలకు భద్రత లేకుండా చేశాడన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను జగన్‌రెడ్డి ఇస్తున్నట్టు అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నాడని విమర్శించారు. పరిపాలన గురించి కనీస అవగాహన లేకుండా లక్షల కోట్ల అప్పులను ప్రజల నెత్తిన గుదిబండగా తగిలించిన ఘనత జగన్‌రెడ్డిదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఎన్‌డీఏ కూటమితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సరిపూడి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి దండే కిషోర్, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బిలాల్, బీసీ నాయకులు సింహాద్రి శ్రీనివాసరావు, తాడికొండ శ్రీనివాసరావు చెరుకూరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



పెదపరిమిలో సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

అభివృద్ధి మరిచి.. అప్పుల రాష్ట్రంగా మిగిల్చారు

● రాజధాని రైతులు, మహిళలు



తాడికొండలో నిరసనలు వ్యక్తం చేస్తున్న మహిళలు, రైతులు

తాడికొండ, ఏప్రిల్ 26: సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి మరిచి.. అప్పుల రాష్ట్రంగా మిగిల్చారని రైతులు, మహిళలు అన్నారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా, రాజధాని రైతులకు మద్దతుగా, బిల్డ్ అమరావతి పేరిట తాడికొండలో రైతులు, మహిళలు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజధాని సమస్య ఒక కులం, మతం, వ్యక్తి, ప్రాంతానికి సంబంధించింది కాదని రాష్ట్ర ప్రజలకు సంబంధించిందని తెలిపారు. విశాఖ, కర్నూలు వాసులు మూడు రాజధానులు వద్దు అమరావతే ముద్దు అని అంటున్నా రన్నారు. ఎన్నికలకు ముందు గృహప్రవేశం చేసి తాను రాజధాని అమరావతిలో సొంతిల్లు కట్టుకున్నానని, సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు అద్దె ఇంటిలో ఉంటున్నారని చెప్పిన జగన్ తర్వాత మూడు రాజధానుల ప్రకటన ఎందుకు చేశారో చెప్పాలన్నారు. పాదయాత్రలో గానీ, ఎన్నికల మ్యానిఫెస్టోలో కాని 3 రాజధానులని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ప్రజావేదిక కూల్చివేత, అన్న క్యాంటీన్లు మూసివేత, ఇసుక కొరత, లక్షలాది మంది కార్మికులను రోడ్డుపాలు చేసిన జగన్ రాష్ట్రంలో అరాచకపాలనను కొనసాగించారన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయటానికి, భూములను కబ్జా చేయటానికే విశాఖలో రాజధానిని ఏర్పాటు చేస్తామని ప్రకటించారన్నారు.

జగన్ పాలనలో దళితులకు రక్షణ కరవు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 26: జగన్‌రెడ్డి పాలనలో దళితులకు కనీస రక్షణ లేకుండా పోయిందని పలువురు దళిత నాయకులు ఆరోపించారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గుంటూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేమూరి మైనర్‌బాబు మాట్లాడుతూ దళితులకు మేనమామనని చెప్పుకునే జగన్‌రెడ్డి దళితులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో 188 మంది దళితులు హత్యకు గురయ్యారని, ఆరు వేల మందిపై తప్పుడు కేసులు బనాయించారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన ఉపకార వేతనాలను కూడా రద్దు చేశారని పేర్కొన్నారు. దళిత నేత కొర్రపాటి సురేష్ మాట్లాడుతూ దళితులకు రక్షణ, సంక్షేమ ఫలాలు అందాలంటే రాబోయే ఎన్నికల్లో ప్రతి దళితుడు టీడీపీ విజయానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గంజి రవి తేజ, పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దళిత నాయకులు

కన్నుల పండువగా కుంకుమ పూజ

కాకుమాను, ఏప్రిల్ 25: మండలపరిధిలోని కొండపాటూరులో ఉన్న స్వయంభు పోలేరమ్మవారి కుంకుమ పూజా మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. కుంకుమ పూజ సందర్భంగా అమ్మవారికి మంత్ర జలాలతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం ఆలయం ఎదుట ఉన్న మండపంలో అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి అమ్మవారికి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కంఠమనేని నరేష్‌బాబు దంపతులు అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులకు కుంకుమ, పసుపు, తదితర పూజాసామగ్రిని అందజేశారు. ఈ నెల 30న అమ్మవారి తిరునాళ్ల, శిడిమాను మహోత్సవం జరుగుతుందని ఆలయ ఈవో సురేష్‌బాబు తెలిపారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

తాడేపల్లి, ఏప్రిల్ 26: ప్రజా సమస్యలను పరిష్కరించేది ఎర్రజెండా మాత్రమేనని సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఎంటీఎంసీ పరిధిలోని ఇప్పటంలో వామపక్ష అభ్యర్థులను, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సీపీఎం నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావును, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్మివేసిన నరేంద్ర మోదీ దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టారని వివర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ గోపాలరావు, సీపీఎం నాయకులు వంకాయలపాటి శివనాగరాణి, బి.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్



విద్యార్థినికి ధ్రువపత్రాన్ని అందజేస్తున్న కేఎల్‌యూ వీసీ సారధివర్మ తదితరులు

తాడేపల్లి, ఏప్రిల్ 26: కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయ స్థాయిలో నిర్వహించిన కేఎల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వడ్డేశ్వరంలోని వర్సిటీ క్యాంపస్‌లో శుక్రవారం నాడు కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైం ది. ఈ సందర్భంగా వీసీ డాక్టర్ సారధివర్మ మాట్లాడు తూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో మూడు విడతలుగా జాతీయ స్థాయిలో ప్రవే శ పరీక్ష నిర్వహించినట్టు చెప్పారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు తమ విశ్వవిద్యాలయంలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్నట్టు ఆయన చెప్పారు. అదే విధంగా తమ విద్యా సంస్థలో ఇంజనీరింగ్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 26 నుంచి 30వరకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. మెరిట్ విద్యార్థులకు తాము ఫీజు రాయితీలు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రోవీసీ ఎన్ వెంకటరామ్, రిజిస్ట్రార్ కె.సుబ్బారావు, అడ్మిషన్స్ డైరెక్టర్ జె.శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ టి.పవన్‌కుమార్, వివిధ విభాగాల డీన్‌లు, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

ఓటు ద్వారా వైసీపీని ఇంటికి పంపుదాం

● తుళ్లూరులో టీడీపీ నాయకులు, కార్యకర్తల విస్తృత ప్రచారం



సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేస్తున్న టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు

తుళ్లూరు, ఏప్రిల్ 26: మూడు ముక్కలాటతో అమరావతి రాజధానిని నిర్వీర్యం చేసి ప్రజల జీవితాలను నడిరోడ్డు మీదకు నెట్టిన వైసీపీని ఓటు ద్వారా ఇంటికి పంపాలని టీడీపీ కూటమి నాయకులు కార్యకర్తలు తుళ్లూరులో శుక్రవారం మూడోరోజు ప్రచారం చేశారు. టీడీపీ ప్రవేశపెట్టే సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ప్రతి గడపకు వెళ్ళి ప్రచారం చేస్తున్నారు. పేదల జీవితాలకు వెలుగు వచ్చి, అమరావతి రాజధాని అభివృద్ధి చెంది లక్షల కోట్లు రాష్ట్ర సంపదగా మారాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాజధానిలో పేదల ప్రజలకు ఉపాధి లేకుండా చేసి వలసకు వైసీపీ ప్రభుత్వం కారణమైందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు అన్నారు. పేదలు ఆర్థికంగా ఎదగాలని ఆలోచించి సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు మానిఫెస్టోలో పొందు పరిచారన్నారు. ఈ సారి ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలవటం ఖాయమన్నారు. చంద్రబాబు సీఎం కావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు కాటా అప్పారావు, నాయకులు బండ్ల శ్రీనివాసరావు, జమ్ముల అనిల్, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ కిరణ్ కుమార్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ అల్లాభక్షు, బుడే(టైర్లు), బాజీ, నాగులు మీరా, విక్టరి సుభానీ, బీసీ నాయకులు సాంబశివరావు, నరసింహరావు, జనసేన నాయకులు చిక్కాల నరసింహరావు, బేతు సురేంద్రబాబు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 26: గుంటూరు జిల్లా సబ్ జూనియర్, జూనియర్ పురుషులు, మహిళల క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు మంగళగిరిలోని ఫిట్‌జోన్ జిమ్‌లో ఆదివారం ఉదయం జరుగుతాయని పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, షేక్ సంధాని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా అందజేయలని సూచించారు. ఎంపికైన పవర్ లిఫ్టర్లు మే 5వ తేదీన విశాఖపట్నంలో జరిగే ఏపీ సబ్ జూనియర్, జూనియర్ మెన్ అండ్ ఉమెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు.

తెనాలి అసెంబ్లీ స్థానానికి 20 నామినేషన్లు

● 7 నామినేషన్లు తిరస్కరణ ● వైసీపీ నామినేషన్‌పై టీడీపీ అభ్యంతరం

తెనాలి, ఏప్రిల్ 26, (ఆంధ్రజ్యోతి): తెనాలి అసెంబ్లీ స్థానానికి మొత్తం 27 నామినేషన్లు పడితే, వాటిలో 20 నామినేషన్‌లు చెల్లుబాటయ్యాయి. మరో 7 నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయినట్టు అధికారులు తెలిపారు. ఇక్కడ ప్రధాన పార్టీలైన జనసే, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థిగా నాదెండ్ల మనోహర్ వేసిన ఒకేఒక్క నామినేషన్ చెల్లుబాటయితే, అధికార వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌వేసిన రెండు నామినేషన్లు, ఆయన భార్య పుష్ప స్వతంత్ర అభ్యర్థిగా వేసిన నామినేషన్‌లు అనుమతి పొందాయని ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. అయితే శివకుమార్ నామినేషన్‌లోని ఫారం-26లో అఫిడవిట్ కింద అందించిన పత్రాల్లో నోటరీ సంతకం, అభ్యర్థి సంతకం వేరువేరు తేదీలతో ఉండటం చర్చనీయాంశమైంది. ప్రధాన పార్టీలతో పాటు సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ తరపున ఎస్. గోపాల్, తెలుగు జనతాపార్టీ తరపున కొడూరు నాగరాజు, తెలుగు విజయం పార్టీ తరపున చుక్కపల్లి ప్రసాద్, బీఎస్పీ తరపున కారుమంచి సునీల్ సందీప్, జైభారత్ నేషన్ పార్టీ తరపున షేక్ భాషా పోటీలో ఉన్నారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీ నుంచి పఠాన్ అమానుల్లా ఖాన్ నామినేషన్‌లు చెల్లుబాటయ్యాయి. గుంటూరుకు చెందిన ఆయన ఐ.యు.ఎం.ఎల్ పార్టీ తరపున తెనాలి స్థానానికి ఏకంగా నాలుగు నామినేషన్‌లు వేశారు. అయితే ఈ నాలుగూ చెల్లుబాటయ్యాయి. ఇదిట్లా ఉంటే... స్వతంత్రులు ఐదుగురి నామినేషన్‌లు చెల్లుబాటయ్యాయి. అయితే వీరిలో ఎంతమంది చివరకు పోటీలో నిలుస్తారనేది ఉపసంహరణల తర్వాత తేలనుంది.

ఆ ఇద్దరి నామినేషన్లు తిరస్కరించటంతో...

తిరస్కరణకు గురయిన ఏడు నామినేషన్లలో ఇద్దరి నామినేషన్లు ప్రధానంగా చర్చకు వచ్చాయి. వారిద్దరి పేర్లు ప్రధాన పార్టీల అభ్యర్థుల పేర్లు పోలి ఉండటం కారణం. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసేందుకు నామినేషన్ వేసిన మనోహర్ పేరు జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పేరులా ఉండటం నిన్నటి వరకు కొంత చర్చనీయాంశంగా ఉంది. మరోపక్క స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన శివకుమార్ పేరు కూడా వైసీపీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ పేరుతో పోలి ఉండటంతో వీరిద్దరూ ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఇబ్బందిగా మారతారేమోననే చర్చ సాగింది. పేరు చూసి ఓటేసే ఓటర్లలో కొందరయినా పొరపాటు పడితే కొన్నయినా ఓట్లు చీలతాయేమోననే ఆలోచన ఉంది. అయితే శుక్రవారం జరిగిన స్క్రూటినీలో వీరిద్దరి నామినేషన్‌లను ఎన్నికల అధికారులు కొన్ని కారణాలతో తిరస్కరించటంతో ఆ చర్చకు తెరపడింది.



నామినేషన్ల పరిశీలన అనంతరం వివరాలు వెల్లడిస్తున్న ఆర్వో లక్ష్మీ కుమారి తదితరులు

పొన్నూరులో 22 నామినేషన్ల ఆమోదం

● 5 నామినేషన్ల తిరస్కరణ ● అంబటి నామినేషన్‌పై టీడీపీ అభ్యంతరం

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 26: పొన్నూరు శాసనసభ స్థానానికి దాఖలైన నామినేషన్ల పరిశీలన కార్యక్రమం శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. అభ్యర్థుల సమక్షంలో 27నామినేషన్లు పరిశీలించి 5 నామినేషన్ల తిరస్కరించారు. అంబటి మురళీకృష్ణ నామినేషన్ ఆమోదించినందున ప్రత్యామ్నాయంగా నామినేషన్ దాఖలు చేసిన సిద్ధినేని శ్రీనివాసరావు నామినేషన్‌ను తిరస్కరించారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి జక్కా రవీంద్రనాద్ నామినేషన్ ఆమోదించినందున ప్రత్యామ్నాయ అభ్యర్థి అందె దిలీప్ కుమార్ నామినేషన్‌ను తిరస్కరించారు. అలాగే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ నామినేషన్‌ను ఆమోదించినందున అయన సతీమణి జ్యోతిర్మయి వేసిన 2 నామినేషన్లు తిరస్కరించారు. అలాగే ఆదాల బ్రహ్మయ్య అనే వ్యక్తి బ్యాంక్ డిటైల్స్ ఓటర్ల జాబితాలోని వివరాలు, ప్రతిపాదకుల వివరాలు, ఫారం-26 అఫిడవిట్‌ను అందచేయని కారణంగా బ్రహ్మయ్య నామినేషన్‌ను తిస్కరించారు.

విద్యుదాఘాతంతో ఒకరు మృతి

పెదకాకాని, ఏప్రిల్ 26: విద్యుదాఘాతానికి గురై ఒక వ్యక్తి మృతిచెందిన ఘటన మండల కేంద్రమైన పెదకాకానిలో శుక్రవారం జరిగింది. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పెదకాకానిలోని పాతూరు ప్రాంతానికి చెందిన షేక్ ముస్తఫా (38) నిద్రలేచి పంచాయతీ సరఫరా చేస్తున్న తాగునీటిని పట్టుకునేందుకు నీళ్ల మోటార్ వేశాడు. మోటర్‌ను ఆపేందుకు కరెంటు బోర్డుకు చేయి తగిలింది. షాక్ కొట్టి తీవ్ర అస్వస్థతకు గురై అక్కడే పడిపోయాడు. వెంటనే బంధువులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చనిపోయినట్లుగా వైద్యులు నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు.

నేడు మాజీ క్రికెటర్ అంబటి రాయుడు పర్యటన

తెనాలి రూరల్, ఏప్రిల్ 26: రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ జనసేన పార్టీ నాయకుడు మాజీ క్రికెటర్ అంబటి రాయుడు తెనాలి మండలంలో పర్యటించనున్నారు. శనివారం మండలంలోని నందివెలుగు, కొలకలూరు, కాజీపేట గ్రామాల్లో ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలిసి మిని మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఉమ్మడి పార్టీ అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రంలో జరగబోయే అభివృద్ధి, ప్రజలకు అందించే సంక్షేమంపై ఆయన ప్రచారం నిర్వహిస్తారని జనసేన కార్యాలయ వర్గాలు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

తెనాలి, మారీసుపేట ఏప్రిల్ 26: స్థానిక బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద అన్నదాత సుఖీభవ తెనాలి వారి ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. కొత్తగొర్ల ఆంజనేయులు, కొత్తగొర్ల విజయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకట పూర్ణచంద్రరావు, శ్రీనివాసరావు, కుటుంబ సభ్యుల సహకారంతో చల్లని మజ్జిగను పాదచారులకు, పట్టణ ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుర్రా శ్రీనివాసరావు, జీవీ నారాయణ, చంద్రశేఖర్, అబ్దుల్ రజాక్, పోతరాజు, బాలునాయక్, చంటి, మురళిబాబు పాల్గొన్నారు.

రైల్వే బుకింగ్ కౌంటర్ వద్ద గుర్తు తెలియని మృతదేహం

తెనాలి క్రైం, ఏప్రిల్ 26: పశ్చిమ రైల్వే బుకింగ్ కౌంటర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. తెనాలి రైల్వే పోలీసులు వివరాల మేరకు శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని 55-60సంవత్సరాల కలిగిన వ్యక్తి పశ్చిమ బుకింగ్ కౌంటర్ సమీపంలోని మృతిచెంది ఉండగా గుర్తించారు. ఇది సహజ మరణంగా భావిస్తున్నామని, మృతుని సమాచారం లభించకపోవడంతో దీనిపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడిన జగన్

మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 26: పరిశ్రమలను తరిమేసి రాష్ట్ర యువత భవిష్యత్తుతో జగన్‌రెడ్డి చెలగాటం ఆడారని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఆధ్వర్యంలో మేముసైతం రాష్ట్రం కోసం ప్రచార పోస్టర్లను నరేంద్రకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్రం బాగుకోసం సాంకేతిక నిపుణులు ముందడుగు వేయటం శుభపరిణామం అన్నారు. ఐదేళ్ల కాలంలో రాష్ట్ర యువత ఉపాధి లేక వలసబాట పట్టిన దారుణ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. పరిశ్రమలను రాష్ట్రంనుంచి తరిమేసి యువత భవిష్యత్తుతో వైసీపీ ప్రభుత్వం ఆటలాడిందని దుయ్యబట్టారు. టీడీపీ హయాంలో రాష్ట్రంలో అనేక సంస్థలను నెలకొల్పినట్లు చెప్పారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా అమర్‌రాజా, లూలూ గ్రూప్ వంటి సంస్థలను రాష్ట్రం నుంచి తరిమేశారన్నారు. అలాగే కియా వంటి సంస్థలపై వేధింపులకు పాల్పడటం వల్ల పరిశ్రమ విస్తరణ నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభావం రాష్ట్ర యువతపై పడి స్థానికంగా ఉపాధి లభించక పొరుగు రాష్ట్రాలకు వలస వేళ్లే పరిస్థితులు ఏర్పడటం ఆందోళనకరం అన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అమల్లోకి వస్తే పరిశ్రమలను రప్పించి యువత ఉపాధికి బాటలు వేస్తామన్నారు. తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్‌ను అభినందించారు. కార్యక్రమంలో కోన అనురూప్‌శర్మ, ఉపాళ్ళ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



మేము సైతం రాష్ట్రం కోసం పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



నరేంద్ర సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయ కులు, కార్యకర్తలు

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు కార్యకర్తలు

పెదకాకాని, ఏప్రిల్ 26: పెదకాకాని మండలం పెదకాకాని గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన నాయకులు జొన్నలగడ్డ యశోద (శివాలయం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యురాలు), వరికుంట శౌరికుమారి (పంచాయతీ మాజీ మెంబర్), యండూరి చిన్నబ్బాయి (సీనియర్ వైసీపీ నాయకుడు), యండూరి మనోహర్, యండూరి రాము, కొమ్మల జానకీరామ్ వరికుంట యోహాన్, గుంటగాని కృపరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు చింతలపూడి గ్రామంలో దూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రకుమార్ గెలుపునకు శక్తి వంచన లేకుండా పనిచేస్తామని తెలియజేశారు.

కార్యక్రమంలో పెదకాకాని మండల అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, గ్రామ అధ్యక్షుడు కుక్కల మల్లికార్జునరావు, పార్టీ నాయకులు గొల్లపల్లి చిట్టిబాబు, చిరు మావిళ్ల విజయ్‌బాబు, పెండ్యాల నాగసురేష్, సురభి దానేయేలు, ఇల్లా శేఖర్, రాచపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యం

● ఎన్నికల ప్రచారంలో నాదెండ్ల మనోహర్

తెనాలి రూరల్, ఏప్రిల్ 26: రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతోనే ఉమ్మడి పార్టీల అభ్యర్థులు ఎన్నికల్లో పోటీచేస్తున్నారని ప్రజలందరూ ఆశీర్వదించాలని జనసేన పీఏసీ ఛైర్మన్, తెనాలి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలిలో నాదెండ్ల మనోహర్ తలపెట్టిన తెలుగు జనచైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం ఉమ్మడి పార్టీల శ్రేణులతో కలిసి పట్టణంలోని 27, 28 వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా మనోహర్ ఇంటింటికి పర్యటిస్తూ వార్డు ప్రజలకు అభివాదం చేస్తూ వారి యోగక్షేమాలను విచారించారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పోటీచేస్తున్నారని తెలిపారు. తెనాలి ప్రాంతంలో అనేక సమస్యలు ప్రజలు తన దృష్టికి తీసుకువస్తున్నారని.. శానిటేషన్, దోమల వృద్ధి, తాగు నీరు రావడంలేదని, వీధి దీపాలు వెలగడం లేదంటూ చెప్పారన్నారు. అధికార పార్టీ నేతలు మాత్రం తెనాలి ప్రాంతాన్ని సుందర తెనాలిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పుకుంటున్నారని వారు చెప్పిన విధంగా చేస్తే ప్రజలు ఎందుకు సమస్యలు తెలుపుతున్నారని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలు తెలిపిన ప్రతి సమస్య పరిష్కరించడంతో పాటు తెనాలి ప్రాంతాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో ముందుకునడుపుతానని చెప్పారు. మనోహర్ వార్డు పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా ఉమ్మడి పార్టీ నాయకులు ఆయనకు గజమాలతో స్వాగతం పలకగా వీరమహిళలు, తెలుగు మహిళలు మనోహర్‌కు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో ఉమ్మడి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



వార్డు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తున్న నాదెండ్ల మనోహర్

నాదెండ్ల మనోహరం ప్రచారం

తెనాలి రూరల్, ఏప్రిల్ 26: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ఉమ్మడి పార్టీల అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమని ఉమ్మడి పార్టీల తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ సతీమణి డాక్టర్ మనోహరం అన్నారు. నియోజవర్గంలో ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ల గెలుపును కాంక్షిస్తూ ఆ పార్టీ శ్రేణులతో కలిసి మనోహరం పట్టణంలోని 12వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి, ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తూ, ఉమ్మడి అభ్యర్థుల గెలుపుతో జరిగే అభివృద్ధి, సంక్షేమాన్ని వార్డు ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న మనోహర్‌కు గాజుగ్లాసు గుర్తుపై, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఆమె ప్రజలను అభ్యర్థించారు. ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గ్లాసును చూపుతూ ఓటు అభ్యర్థిస్తున్న మనోహరం

పలువురు జనసేన చేరిక

తెనాలి రూరల్, ఏప్రిల్ 26: రానున్న ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జనసేన పీఏసీ ఛైర్మన్, తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని చెంచుపేటలో నాదెండ్ల మనోహర్ సమక్షంలో వైసీపీ నుండి పలువురు జనసేన పార్టీలోకి చేరారు. వారిని నాదెండ్ల మనోహర్ పార్టీ కండువాను కప్పి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రజలందరికి మంచి చేయాలన్న సంకల్పంతో ఉమ్మడి పార్టీ ముందుకు వెళుతుందన్నారు. వైసీపీని వీడి జనసేన పార్టీలోకి చేరడం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి పార్టీల ఎన్నికల మినిమేనిఫెస్టోను ప్రజలకు వివరించి అభ్యర్థుల విజయానికి పాటుబడాలని మనోహర్ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో ఉమ్మడి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

కొలకలూరు కాలువలో గుర్తుతెలియని మృతదేహం

తెనాలి రూరల్, ఏప్రిల్ 26: మండలంలోని కొలకలూరు పంట కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉండవచ్చని, అతడు ఎరుపురంగు టీషర్ట్, బ్లాక్ ప్యాంట్ ధరించి ఉన్నాడన్నారు. అతడి వద్ద ఎటువంటి వివరాలు లభించలేదన్నారు. మృతదేహం ఉబ్బికాలువలో పైకి తేలుతూ కనింపించడంతో స్థానికులు గుర్తించి సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మూడేళ్లుగా కొనసా...గుతున్న నాడు-నేడు పనులు

● నిధులు లేక నీరసం ● జూన్ నాటికి కూడా పూర్తి చేయలేని పరిస్థితి

తెనాలి అర్బన్, ఏప్రిల్ 26: ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను సమూలంగా మార్చివేస్తాం అన్న ముఖ్యమంత్రి జగన్ మాటలు నీటి మూటలు అయ్యాయి. పాఠశాలల కోసం ప్రవేశ పెట్టిన నాడు-నేడు పథకం రెండో దశ పనులు మూడేళ్లుగా మూల్గుతూనే ఉన్నాయి. 2022 జూన్‌లో రెండో దశ కింద పట్టణ, మండల గ్రామాల్లో 39 పాఠశాలల అభివృద్ధికి రూ.17 కోట్లు కేటాయించారు. కానీ నిధులను సకాలంలో విడుదల చేయకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్డు, టాయిలెట్స్, తాగు నీరు, విద్యుత్, ఫర్నీచర్, మరమ్మతులు, రంగులు, గ్రీన్ బోర్డ్స్, ఇంగ్లీష్ ల్యాబ్ కింద టీవీ వంటి పది అంశాలను ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని సంకల్పించారు. కేటాయించిన నిధులన్నీ విడుదల కాకపోవడం, కొద్దిపాటి నిధులు ఇచ్చి ఆ నిధులను అన్ని జిల్లాల్లో అన్ని పాఠశాలలు పూర్తిచేస్తేనే మళ్లీ నిధులు విడుదల ఊసేత్తని కారణంగా పనులైన పాఠశాలలో కూడా నిధులు లేక మిగిలిన పనులను చేపట్టలేకపోయారు. పలు పాఠశాలల్లో రాజకీయ జోక్యం, పనులు చేయడంలో గొడవలు వంటి అంశాలు కారణంగా పనులు పూర్తి చేయకుండా ఉండటం వల్ల తలెత్తిన సమస్య అన్ని పాఠశాలలకు చుట్టుకుంది. అదనపు గదులు, కిచెన్ షెడ్లు, టాయిలెట్స్, మరమ్మతులు వంటి పనులు కమిటీల ద్వారా ప్రధానోపాధ్యాయులు చేయాలని ఆదేశించారు. విద్యుత్ ఉపకరణాలు, టైల్స్, ఫ్యాన్లు, బెంచీలు, గ్రీన్ బోర్డులు, టీవీలు, వాటర్ ప్యూరిఫైర్లు, శానిటరీ పరికరాలు వంటి వాటిని సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ పేరిట కమిటీలతో సంబంధం లేకుండా పంపించి బిల్లులను కమిటీలతో పాస్ చేయించుకున్నారని, అలాంటప్పుడు కమిటీలతో పనేమిటంటూ పలువురు విమర్శిస్తున్నారు. బిల్లులు కూడా అధిక మొత్తం వేసుకుని అంచనాలు మించడంతో కమిటీలు సంతకాలు పెట్టకుండా ఆపినప్పటికీ అధికారుల ద్వారా ఒత్తిడి తెచ్చి అఘమేఘాలపై సంతకాలు పెట్టించారని ఆరోపిస్తున్నారు. సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ పేరిట ఇచ్చిన వాటిలో ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ రూ.350, విద్యార్థులు కూర్చునే బెంచీ రూ.10 వేలు వరకు బిల్లు చేశారని వీటిని మార్కెట్‌లో విచారిస్తే ట్యూబ్‌లైట్ రూ.150, బెంచీ రూ.5 వేలు వరకు మాత్రమే ధరలు ఉన్నాయని కమిటీల సభ్యులు చెబుతున్నారు. గత మార్చి మొదటి వారంలో పాఠశాలలకు అరకొర నిధులు మంజూరు చేసి మిగిలిన పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. చేసిన పనులకు నిధులు డ్రా చేసేందుకు, ఖర్చు చేసిన బిల్లులపై కమిటీ సభ్యులతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సంతకాలు చేసి సంబంధిత సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఎన్నికల విధులకు కేటాయించడంతో వారు పాఠశాలల వంక కన్నెత్తి చూడటం లేదు. దీంతో నిధులను బ్యాంకుల నుంచి డ్రా చేయలేక చేసిన పనుల బిల్లులు సైట్‌లో అప్‌లోడ్ చేయక కమిటీలు సతమతం అవుతున్నాయి. అధికారులంతా ఎన్నికల హడావుడిలో నిమగ్నం కావడంతో నాడు-నేడు పనులకు గ్రహణం పట్టింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి కూడా పనులు పూర్తి చేయలేమని కమిటీల సభ్యులు చెబుతున్నారు.



తెనాలి బాలికల పాఠశాలలో పూర్తి కాని అదనపు తరగతి గదులు

విద్యుత్ సమస్యలపై తెలియజేయండి

● సబ్ ఇంజనీర్ సత్యన్నారాయణ

● అధికారుల ఫోన్ నెంబర్ల మార్పు

కొల్లిపర, ఏప్రిల్ 26: మండలంలోని వినియోగదారులు విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు ఉంటే తెలియజేయాలని, విద్యుత్ అధికారుల నెంబర్లు మార్చడం జరిగిందని సబ్ ఇంజనీర్ సత్యన్నారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక సబ్‌స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారులు విద్యుత్ సమస్యలపై ఈ నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. సబ్ ఇంజనీర్ సత్యన్నారాయణ నెం.6281701129, కొల్లిపర లైన్‌ఇన్‌స్పెక్టర్ రామారావు 6281701139, శ్రీనివాసరావు లైన్‌ఇన్‌స్పెక్టర్ 6281701151, చిన్నబాబు వల్లభాపురం లైన్‌మన్ 6281701168, తూములూరు లైన్‌మన్ ఉమామహేశ్వరరావు 6281701158, మున్నంగి లైన్‌మన్ సురేంద్ర 6281701159, కొల్లిపర లైన్‌మన్ వీరరాఘవయ్య 6281701153, కొల్లిపర లైన్‌మన్ ప్రసాద్ 6281701197, దావులూరిపాలెం లైన్‌మన్ వెంకటేశ్వరరావు 6281701181, కొల్లిపరలంక లైన్‌మన్ కేశవరాయుడు 6281701190, అత్తోట లైన్‌మన్ కిశోర్ 6281701193, దావులూరు అసిస్టెంట్ లైన్‌మన్ పూర్ణచంద్రరావు, 6281701205, చెముడుబాడు అసిస్టెంట్ లైన్‌మన్ శివప్రసాద్ 6281701204లకు ఫోన్‌చేసి సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు.